

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
వరంగల్
ఆదివారం | డిసెంబర్ 03, 2023 | www.navatelangana.com

నేడు తేలనున్న అభ్యర్థుల భవితవ్యం

- అభ్యర్థుల్లో ఉత్కంఠ.. విజేతలెవరో..?
- ఓట్ల లెక్కింపుకు ఏర్పాట్లు పూర్తి



నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

ఉమ్మడి వరంగల్ జిల్లాలో 12అసెంబ్లీ నియోజకవర్గాలలో 2018 ఎన్నికల్లో టిఆర్ఎస్ 10, కాంగ్రెస్ కేవలం 2 నియోజకవర్గాలకే పరిమితమైంది. తాజా ఎన్నికల్లో బీఆర్ఎస్, కాంగ్రెస్‌ల మధ్య నువ్వా ? నేనా ? అన్నట్టుగా పోటీ నడిచింది. ఎగ్జిట్‌పోల్స్ ఎక్కువ మొత్తంలో కాంగ్రెస్‌కు మెజార్టీ స్థానాలు దక్కుతాయని వెల్లడించగా, పలు సంస్థలు బిఆర్ఎస్‌కు మొగ్గు చూపాయి. దీంతో ప్రజల్లో సందేహాలు వ్యక్తమవుతున్నాయి. ఈ క్రమంలో ఆదివారం ఓట్ల లెక్కింపు ఉదయం 8.00 గంటలకు ప్రారంభం కానుండగా తొలి ఫలితం ఉదయం 9.00 గంటలకే వెల్లడయ్యే అవకాశముంది. ఉమ్మడి వరంగల్ జిల్లాలో ఓట్ల లెక్కింపుకు ఆదివారం ఐదు ప్రాంతాల్లో అధికార యంత్రాంగం అన్ని ఏర్పాట్లు చేసింది. వరంగల్, హన్మకొండ జిల్లాలకు చెందిన 5 నియోజకవర్గాల ఓట్ల లెక్కింపు వరంగల్ ఎనుమాముల మార్కెట్‌లో, జనగామ పెంబర్తిలోని విబిఐటి కళాశాలలో 3 నియోజకవర్గాలు, మహబూబాబాద్ జిల్లాలోని 2 నియోజకవర్గాల ఓట్ల లెక్కింపు జిల్లా కేంద్రంలోని తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్‌లో నిర్వహించనున్నారు. భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ మినీ స్టేడియంలో భూపాలపల్లి నియోజకవర్గం ఓట్ల లెక్కింపు జరుగనుంది. ములుగు జిల్లా కేంద్రంలోని జిల్లా కలెక్టరేట్ ఆవరణలోని ఇవిఎం గోదాం పక్కన ములుగు నియోజకవర్గం ఓట్ల లెక్కింపు చేపట్టనున్నారు. ఉదయం 8 గంట లకు ప్రారంభమయ్యే ఓట్ల లెక్కింపుకు అధికార యంత్రాంగం అన్ని ఏర్పాట్లు చేసింది. ఉమ్మడి వరంగల్ జిల్లాలో తాజా ఎన్నికల్లో బిఆర్ఎస్, కాంగ్రెస్ ల మధ్య నువ్వా ? నేనా ? అన్నట్టుగా పోటీ వుంది. దీంతో అభ్యర్థుల్లో తీవ్ర ఉత్కంఠ నెలకొంది. ఉమ్మడి వరంగల్ జిల్లాలో 12 అసెంబ్లీ నియోజకవర్గాలుండగా 2018 ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు 10, కాంగ్రెస్ 2నియోజకవర్గాల్లో విజయం సాధించాయి. రాజకీయ పరిణామాల్లో భాగంగా భూపాలపల్లి నుండి కాంగ్రెస్ అభ్యర్థిగా గెలుపొందిన గండ్ర వెంకటరమణారెడ్డి టిఆర్ఎస్‌లో చేరారు. ములుగు నుండి కాంగ్రెస్ అభ్యర్థిగా గెలిచిన సీతక్క కాంగ్రెస్‌లోనే కొనసాగింది. తాజాఎన్నికల్లో వీరిద్దరు పోటీచేశారు. భూపాలపల్లిలో బిఆర్ఎస్ అభ్యర్థిగా గండ్ర వెంకటరమణారెడ్డి పోటీచేయగా,ములుగు నుండి కాంగ్రెస్ అభ్యర్థి గా సీతక్క పోటీ చేసింది. ఈ ఎన్నికల్లో పాలకుర్తి నుండి బీఆర్ఎస్ అభ్యర్థిగా పోటీ చేసిన మంత్రి ఎర్రబెల్లిదయాకర్‌రావు, డోర్నకల్ నుండి బీఆర్ఎస్ అభ్యర్థిగా పోటీ చేసిన డిఎస్ రెడ్యానా యక్‌లు విజయం సాధిస్తే స్వర్గీయ యతిరాజారావు రి కార్డును సమం చేసిన వారవుతారు. యతిరాజారావు 7 సార్లు ఎమ్మెల్యేగా గెలిచారు. సీనియర్ నేతలు ఎర్రబెల్లి దయాకర్‌రావు, కడియంశ్రీహరి, డిఎస్ రెడ్యానాయక్, రేవూరి ప్రకాశ్‌రెడ్డిలకు ఈ ఎన్నికలు చివరివనే చెప్పాలి. వయస్సురీత్యా వీరికి ఈ ఎన్నికలే చివరిగా రాజకీయ పరిశీలకులు వ్యాఖ్యానిస్తున్నారు.

జిల్లాలో గతంలో ఎన్న డూ లేనివిధంగా మహిళలు పెద్దసంఖ్యలో పోటీచేశారు. కాంగ్రెస్ పార్టీ నుండి ములుగులో సీతక్క, స్టేషన్‌ఘన్‌పూర్‌లో సింగాపురం ఇందిర, వరంగల్ తూర్పు నుండి కొండా సురేఖ, పాలకుర్తి నుండి మామిడాల యశస్వినీ రెడ్డి పోటీ చేశారు. బిజెపి నుండి వరంగల్ పశ్చిమలో రావుపద్మ, డోర్నకల్ నుండి భూక్యా సంగీత, భూపాలపల్లి నుండి చందుపట్ల కీర్తిరెడ్డి పోటీ చేశారు. వీరే కాకుండా బిఎస్పీ నుండి పలువురు మహిళా అభ్యర్థులు పోటీ చేయడం గమనార్హం.

చర్చనీయాంశంగా ఎగ్జిట్ పోల్స్

ఎగ్జిట్ పోల్స్ అన్ని ఎక్కువ సంఖ్యలో కాంగ్రెస్ వైపు మొగ్గు చూపడం గమనార్హం. దీంతో కాంగ్రెస్ శ్రేణుల్లో హర్షాతిరేకం వ్యక్తమవుతుంది. ఉమ్మడివరంగల్ జిల్లాలో నూ మెజార్టీ అసెంబ్లీ నియోజకవర్గాల్లో కాంగ్రెస్ గెలిచే అవకాశాలు కనిపిస్తున్నాయి. పలు నియోజకవర్గా ల్లో బీఆర్ఎస్, కాంగ్రెస్ మధ్య నువ్వా ? నేనా ? అన్నట్టుగా పోటీ వుంది. దీంతో రాజకీయ పరిశీలకులు సైతం ఉత్కంఠభరితమైన పోటీ నేపథ్యంలోఎవరు విజేతలనే విషయం నిర్ధారించలేకపోయారు. ఎట్టకేలకు ఆదివారం ఓట్ల లెక్కింపు ప్రారంభం కానుండడంతో ఈ ఉత్కంఠకు తెరపడనుంది.

వరంగల్‌లో 5 నియోజకవర్గాల ఓట్ల లెక్కింపు

వరంగల్ ఏనుమాముల మార్కెట్ యార్డులో వరంగల్, హన్మకొండ జిల్లాలకు చెందిన 5 నియోజక వర్గాల ఓట్ల లెక్కింపుకు ఏర్పాట్లు పూర్తయ్యా యి. హన్మ కొండ జిల్లాలోని వరంగల్ పశ్చిమ,పరకాలతోపాటు, వరంగల్ జిల్లాలోని వరంగల్ తూర్పు, నర్సం పేట, వర్ధన్నపేట నియోజకవర్గాల ఓట్ల లెక్కింపు ఇక్కడ చేపట్టనున్నారు.

కలెక్టర్ల పరిశీలన

వరంగల్ ఎనుమాముల మార్కెట్‌ను శనివారం హన్మకొండ, వరంగల్ కలెక్టర్లు సిక్తా పట్నాయక్, పి. ప్రావీణ్యలు సందర్శించి ఏర్పాట్లను పర్యవేక్షించారు. కలెక్టర్ల ఆధ్వర్యంలో మ్యాక్ కౌంటింగ్‌ను నిర్వహించారు. కౌంటింగ్ సిబ్బందికి మరోమారు

▸ మిగతా 2లో...

కిట్స్‌లో 9న యాన్యువల్ గ్రాడ్యుయేషన్ డే వేడుకలు

నవతెలంగాణ-హసన్‌పర్తి

మండలంలోని ఎర్రగట్టుగుట్ట కిట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో డిసెంబర్ 9వ తేదీన 2018-2022, 2019-23 సంవత్సర బ్యాచ్ విద్యార్థుల 39వ, 40వ వార్షిక గ్రాడ్యుయేషన్ డే వేడుకలను క్యాంపస్‌లోని ప్లే ఫీల్డ్‌లో నిర్వహిస్తున్నట్లు కిట్స్ ప్రిన్సిపాల్ డాక్టర్ కె.అశోక్‌రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల ఆవరణలో వార్షిక గ్రాడ్యుయేషన్ డేకు సంబంధించిన ఆహ్వాన పత్రాన్ని ఆయన ఆవిష్కరించిమాట్లాడారు. కాకతీయ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్, వరంగల్, (కిట్స్ వరంగల్) తెలంగాణ వారు 5వ, 6వ అటానమస్ బ్యాచ్‌ల (2018-22, 2019-23) 39వ, 40వ గ్రాడ్యుయేషన్ డే వేడుకలు 2023 డిసెంబర్ 9న (శనివారం) రోజు న జరుపుకుంటున్నాట్లు తెలిపారు. వరంగల్ క్యాంపస్ లోని ప్లే ఫీల్డ్‌లో విద్యార్థుల విజయాలు, ప్రశంసల అద్భుతమైన రికార్డుతో ఘనంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ వార్షిక గ్రాడ్యుయేషన్ డేకి ముఖ్య అతిదిగా హైదరాబాద్‌కి చెందిన లిట్‌మినిగ్రీ కంపనీ వైస్ ప్రెసిడెంట్, గ్లోబల్ హెడ్ ఎంటర్‌ప్రైజ్ క్లౌడ్ యాప్స్, సేల్స్‌ఫోర్స్, అమర్‌నాథ్ జూలూరి, గౌరవ అతిథిగా కాకతీయ విశ్వవిద్యాలయం వరంగల్ పరీక్షల నియంత్రణాధికారి ప్రొఫెసర్ పి.మల్లారెడ్డి సరస్వతీ మాతను ప్రార్థిస్తూ జ్యోతి ప్రజ్వళన చేసి గ్రాడ్యుయేషన్ డే వేడుకలను ప్రారంభించనున్నట్లు తెలిపా రు. ఈ గ్రాడ్యుయేషన్ డేరోజున కిట్స్ వరంగల్ గవర్నింగ్ బాడీ చైర్మన్, కెప్టెన్ వి.లక్ష్మీ కాంతరావు ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహిస్తారని, కిట్స్ వరంగల్ కోశాధికారి పి.నారాయణరెడ్డి గ్రేస్ చేస్తారని తెలిపారు. ఈ 2018-22, 2019-23 విద్యాసంవత్సరానికి సంబంధించిన వివిధ ఇంజినీరింగ్ విభాగాల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన 14 మందికి బంగారు పతకాలు అందజేయనున్నట్లు తెలిపారు. జాతీయ స్థాయి పోటీలలో క్రీడలు, అథ్లెటిక్స్‌లో కేయూ ఓవరాల్ ఛాంపియన్‌షిప్ పొందిన విద్యార్థుల అభినందన సన్మాన కారక్రమం ఉంటుందని తెలిపారు. విద్యాసంవత్సరము (ఏవై) 2018-22, 2019-23 బ్యాచ్ విద్యార్థులు డిగ్రీ పట్టా పొందేందుకు తప్ప కుండా వార్షిక గ్రాడ్యుయేషన్ డేకు హాజరుకావాల ని సూచించారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఎం. కోమల్‌రెడ్డి, వి.రాజగోపాల్,కె.వేణుమాధవ్, సి.వెం కటేష్, హెచ్‌ఓడీలు డాక్టర్ ఎం.శ్రీకాంత్, డాక్టర్ జి.రా జేందర్, అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ డి.ప్రభా కరా చా రి, అధిపతులు, అధ్యాపకులుపాల్గొంటారని తెలిపారు.



నేడు విజయోత్సవ ర్యాలీలు, వేడులకు నో పర్మిషన్

- వరంగల్ సీపీ అంబర్ కిశోర్ ఝా

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి



వరంగల్ పోలీసు కమిషనరేట్ పరిధిలో ఆదివారం విజయోత్సవ ర్యాలీలు, వేడుకలు నిర్వహించుకోవడానికి అనుమతి లేదని వరంగల్ పోలీసు కమిషనర్ అంబర్‌కిశోర్‌ఝా తెలిపారు.ఆదివారం ఉదయం 7 గంటలకు ఏనుమాముల మార్కెట్ యార్డులో వరంగల్ తూర్పు, నర్సంపేట, వర్ధ న్నపేట, వరంగల్‌పశ్చిమ, పరకాల నియోజకవ ర్గాల ఓట్ల లెక్కింపు జరుగనుంది. ఈ నేపథ్యంలో ఎన్నికల కమిషన్ ఆదేశానుసారంగా ఆదివారం ఎక్కడా విజయోత్సవ ర్యాలీలు, వేడుకలను నిర్వహించొద్దని పోలీసుకమిషనర్ పేర్కొన్నారు. వరంగల్ పోలీసు కమిషనరేట్ పరిధిలో 144 సెక్షన్ అమలులో వున్నందునా డిజే వినియోగం, ద్విచక్ర వాహనాల ర్యాలీలు, ఇతర ర్యాలీలతోపాటు సంస్కృతిక కార్యక్రమాల నిర్వహణ, గుంపులు, గుంపులుగా తిరగడం నిషేధమన్నారు. విజయం సాధించిన అభ్యర్థులు, కార్యకర్తలతోపాటు ఓటమిపాలైన పార్టీ నాయకులు, కార్యకర్తలు సైతం సమన్వయంతో వ్యవహరిస్తూ పోలీసులకు పూర్తి సహకారాన్ని అందించాల్సిందిగా కోరారు. ఎవరైనా పోలీసుల నిబంధనలు అతిక్రమిస్తే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

- జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎం.కృష్ణమూర్తి

నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ



చట్టాలపై విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎం.కృష్ణమూర్తి పేర్కొన్నారు. హనుమకొండ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి జె.ఉపేందర్‌రావు అధ్యక్షతన హనుమకొండ కాకతీయ మహిళా డిగ్రీ కళాశాలలో శనివారం న్యాయ విజ్ఞాన సదస్సును నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రధాన న్యాయమూర్తి ఎం.కృష్ణమూర్తి హాజరై మాట్లాడుతూ విద్యా ర్థినీలు వివిధ చట్టాల గురించి అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. సమాజంలో విద్యార్థినీలు, మహిళలపై జరుగుతున్న అన్యాయాలను ఎదుర్కో వడానికి వారికి న్యాయ సేవాధికార సంస్థలు అందు బాటులో ఉంటాయన్నా రు. విద్యార్థినులు కష్టపడి చదివి భవిష్యత్తులో ఉన్నత స్థానాలు పొందాలని తెలిపారు. ర్యాగింగ్‌లకు పాల్పడి తమ బంగారు భవిష్యత్తును నాశనం చేసు కోవద్దన్నా రు. గృహహింస, చట్టం, వరకట్న వేధింపుల చట్టాలు, మెయింటె నెన్స్ చట్టం తదితర మహిళాచట్టాల గురించి వివరించారు. ఈ సదస్సులో సంస్థ కార్యదర్శి జిల్లా ఉపేందర్‌రావు న్యాయ సేవాధికార సంస్థల విధులు, లక్ష్యాల గురించి వివరించారు. ఈ సదస్సులో డిప్యూటీ లీగల్ ఎయిడ్ డిఫె న్స్ కౌన్సిల్ శ్రీకాంత్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

అసైన్డ్ భూములను దారి మళ్లీస్తున్న కేసీఆర్

- ఎస్సీ డిపార్ట్‌మెంట్ చైర్మన్ డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

6000 కోట్లను అసైన్డ్ భూములను కెసిఆర్ దారి మళ్లిస్తున్నారని హనుమకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ డిపార్ట్‌మెంట్ చైర్మన్ డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ మాట్లాడుతూ పీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రభుత్వం ఏర్పాడుతుందని ధీమా వ్యక్తం చేసారు. రైతుబంధు డబ్బులను, ఎలక్షన్‌కోడ్ కారణంగా ఆగిన నేపథ్యంలో ప్రభుత్వం పడిపోతుందని అందిన కాడికి దోచుకునే ఉద్దేశ్యంతో కమిషన్ ఇచ్చే కాంట్రాక్టర్ లకు డబ్బులు ఇస్తున్నారు. నిజంగా రైతుల మీద ప్రేమ ఉంటే రైతులకు ఇవ్వాలి కానీ తెలంగాణ ను అభివృద్ధిలో వెనుక పడేసారు. పేదలకు ఇచ్చిన అసైన్డ్, ప్రభుత్వ భూములను బినామీ పేర్ల మీద వివిధ వ్యక్తులకు ధరణి ద్వారా తెలంగాణ మొత్తం ముఖ్యంగా రంగారెడ్డి సంగారెడ్డి మేడ్చల్ లో రిజిస్ట్రేషన్ చేస్తున్నారు. ఎలక్షన్ కోడ్ కారణంగా ఏ పని ప్రభుత్వం చేయాలన్న ఈసీ అనుమతితో అధికారులు ప్రభుత్వ డబ్బులను భూములను ఆస్తులను కాపాడాలని కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేస్తుందన్నారు. సీఎం కేసీఆర్ సామాన్య ప్రజలను పదేళ్లలో కలవకుండానే పోయారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రతి రోజు సామాన్య ప్రజలను కలిసి వారికష్టాలను తీరుస్తామన్నారు.

రాబోయే కాంగ్రెస్ ప్రభు త్వం లో రాష్ట్రాన్ని ప్రజలను కాపాడి అభివృద్ధి పథంలో నడిపిస్తాం అని అన్నారు.

c m y k

అనుదినం... జనస్వరం
2
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
ఆదివారం డిసెంబర్ 03, 2023 www.navatelangana.com

4 నుండి 'అజర'లో ఉచిత వైద్య సేవలు

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా



హనుమకొండ ములుగురోడ్‌లోని అజర హాస్పిటల్ నాల్గవ వార్షికోత్సవం సందర్భం గా ఉచిత వైద్య సేవలు అందిస్తున్నట్లు హాస్పిట ల్ ఎండి డాక్టర్ బి.శివసుబ్రమణ్యం తెలిపారు. ఈనెల 4 నుండి 17 వరకు పక్షంరోజుల పాటు హాస్పిటల్‌లో ఉచిత డాక్టర్ కన్సల్టేషన్, ఉచిత రక్త, మూత్ర, గుండెపరీక్షలు, ఉచితషుగర్, బీపీ పరీక్ష లు, ఉచిత డైటీషన్ కన్సల్టేషన్, ఉచిత పాప్‌స్మీర్ పరీక్ష నిర్వహించనున్నట్లు తెలిపారు. వివిధవిభాగాలకు చెందిన వైద్యనిపుణులు 15 రోజులు అందుబాటులో ఉంటారని తెలిపారు. ఆసుపత్రిలో ఇన్ పేషెంట్లుగా చేరిన వారికి వివిధ రకాల శస్త్రచికిత్సలపై ప్రత్యేక తగ్గింపు అందించనున్నట్లు డాక్టర్ శివసుబ్రమణ్యం తెలిపారు.అలాగే పూర్తిబాడీచెకప్ పరీక్షలు కేవలం రూ. 6999 లకే నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ అవకాశాన్ని ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రజలు సద్వినియో గం చేసుకోవాలని ఆయన కోరారు. వైద్య సేవలతో పాటు వైద్యరంగంలో పనిచేసే వారి కోసం 17 రకాలైన ఉచిత వైద్య శిక్షణా తరగతులను నిష్ణాతులైన బందాలచే నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.

వీటితో పాటు ప్రముఖ వైద్యులచే ఐదు ఉచితవైద్య సదస్సులను నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.

కరాటేలో జెడ్పీఎస్ఎస్ విద్యార్థుల ప్రభంజనం



నవతెలంగాణ-హసన్‌పర్తి

కరాటే పోటీలలో జడ్పీఎస్ఎస్ విద్యార్థులు అత్యంత ప్రతిభను కనబర్చి విజేతలుగా నిలిచినట్లు హెచ్ఎం సుమతి దేవి తెలిపారు. స్కూల్ గేమ్స్ ఫేడరేషన్ 2వ తేదీన నిర్వహించిన జిల్లా స్థాయి కరాటే టోర్నమెంట్‌లు హసన్‌పర్తి ప్రభుత్వ బాలికల పాఠశాలకు చెందిన ముగ్గురు విద్యార్థులకు పాఠశాల ఆవరణలో నిర్వహించిన అభినందన సభలో ఆమె మాట్లాడారు. 59 కిలలో విభాగం అండర్-17 కరాటే టోర్నమెంట్‌లో బి.శ్రీహర్షిణి, 65 కిలోల విభాగంలో శ్రీహర్షిణి, 60 కిలోల విభాగంలో అండర్-14 టోర్నమెంట్‌లో ప్రణతి ఎంపికైనట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయుడు నవీన్‌కుమార్, కరాటే మాస్టర్ వంశీ, అధ్యాపక సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

కేయూ అధికారులకు తెలంగాణ హైకోర్టు షోకాజ్ నోటీసు జారీ

నవతెలంగాణ-హసన్‌పర్తి

కాకతీయ విశ్వవిద్యాలయ అధికారులకు తెలంగాణ హైకోర్టు షోకాజ్ నోటీసు జారీ చేసింది. కాకతీయ యూనివర్సిటీలో బానోతు నంద కూతురు ఇందిర డిపార్టుమెంట్ ఆఫ్ పొలిటికల్ సైన్స్ చదువుకుంది. ఈమెకు కేంద్ర ప్రభుత్వ గిరిజన సంక్షేమ శాఖ అన్ రిజిష్టర్ క్యాటగిరి క్రింద అప్లై చేసుకోవడంతో మహిళా సాధికారిత బాగంగా పీజీలో 73 శాతం కలిగిన ఇందిరకు నేషన్ ఫెల్లోషిప్ స్కాలర్ షిప్ ఫర్ హయ్యర్ ఎడ్యుకేషన్ ఆఫ్ ఎస్టీ స్టూడెంట్ కింద ఎంపిక చేయడం జరిగింది. ఇలా ఫెల్లోషిప్ పొందిన విద్యార్థులకు అప్పటి వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ సాయన్న, ప్రస్తుత వైస్ చాన్సలర్ రెఫరెన్స్ నెం.1115/బీ2/కేయూ/2018 అడ్మిషన్స్ ఇవ్వడం జరిగింది. ఈ మేరకు ఇందిరకు మాత్రం పీహెచ్‌డీ అడ్మిషన్ ఇవ్వలేదు. ఈ క్రమంలో డైరెక్టర్, డైరెక్టరేట్ ఆఫ్ అడ్మినిస్ట్రేషన్స్ కేయూ ఇందిర సర్టిఫికెట్లు పరిశీలించి జన్యునిటీ సర్టిఫికెట్‌ను కేయూ రిజిస్ట్రార్‌కి ఇవ్వడం జరిగింది. అయినప్పటికి పీహెచ్‌డీలో అడ్మిషన్ ఇవ్వకపోవడంతో హైకోర్టును ఆశ్రయించగా కోర్టు ఇందిరకు పీహెచ్‌డీలో అడ్మిషన్ ఇవ్వాలని కేయూ అధికారులకు షోకాజ్ నోటీసులు జారీ చేసినట్లు బాదితురాలు ఇందిర తెలిపారు.

టీఎస్ఆర్‌జేసీ నుంచి శ్రీహర్షిణి

నవతెలంగాణ-హసన్‌పర్తి



మండలంలోని ఎర్రగట్టుగుట్ట క్రాస్ రోడ్డు తెలంగాణ బాలికల గురుకుల కళాశాలకు చెందిన బి.శ్రీహర్షిణి జిల్లా స్థాయి కరాటే టోర్నమెంట్‌లో అండర్-17 55 కిలోల విభాగంలో విజేతగా నిలిచినట్లు టీఎస్ఆర్‌జేసీ ప్రిన్సిపాల్ ఇం దుమతి తెలిపారు. కళాశాల ఆవరణలో శ్రీహర్షిణిని అభినందించి స న్మానించారు. ఈకార్యక్రమంలో పీడీ ఆకుతోట సాంబయ్య, కరాటే మాస్టర్ వంశీ పాల్గొన్నారు.

నేడు తేలనున్న అభ్యర్థుల భవితవ్యం

(మొదటిపేజీ తరువాయి)

అవగాహన కల్పించారు. ఎన్నికలకమిషన్ నియమ, నిబంధనలపై కౌం టింగ్ సిబ్బందికి సంపూర్ణ అవగాహన కల్పించారు.

లెక్కింపు ప్రక్రియ ఇలా..

స్ట్రాంగ్ రూమ్ నుండి కౌంటింగ్ హాలుకు ఇవిఎంల తరలింపు ప్రక్రియ సీసీ టీవీ కెమెరాలలో రికార్డయ్యే విధంగా చర్యలు తీసుకున్నారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గం కౌంటింగ్ హాలులో 14టేబుళ్లను ఏర్పాటు చేశారు. ప్రతి టేబుల్ వద్ద కౌంటింగ్ సూపర్‌వైజర్, కౌంటింగ్ అసిస్టెంట్, మైక్రో అబ్జర్వర్ ఒక బృందంగా వుంటారు. ప్రతి నియోజకవర్గానికి 3 రిజర్వ్ బృందాలు, 3 పోస్టల్ బ్యాలెట్ లెక్కింపు బృందాలు అందుబాటులో వుంటాయి. ఉదయం 6.00 గంటలకు అబ్జర్వర్, అభ్యర్థుల సమక్షంలో స్ట్రాంగ్ రూం తెరుస్తారు. 8.00 గంటలకు పోస్టల్ బ్యాలెట్ లెక్కింపుతోపాటు ఈవీఎంలలోని ఓట్లను కూడా లెక్కిస్తారు. గతంలో పోస్టల్ బ్యాలెట్ లెక్కింపు పూర్తయ్యాక ఈవీఎంలను ఓపెన్ చేసేవారు. ఈసారి పోస్టల్ బ్యాలెట్ ఓట్ల లెక్కింపునకు ప్రత్యేకంగా టేబుళ్లను ఏర్పాటు చేశారు. ఉదయం 8.00 గంటలకే ఈవీఎంలలోని ఓట్లను లెక్కించడం ప్రారంభిస్తారు. 500 బ్యాలెట్ పేపర్లకు ఒక్క టేబుల్‌ను ఏర్పాటు చేశారు. హెూం ఓటింగ్ ఓట్లను, మొదటి రౌండ్‌లో ఈవీఎంలలోని ఓట్ల లెక్కింపు తర్వాత వచ్చిన ఓట్లకు కలిపి ప్రకటిస్తారు. 20 నిమిషాలకో రౌండ్ ఫలితం వెల్లడించనున్నారు. ఈ నేపథ్యంలో 16 రౌండ్లతో వున్న వరంగల్ తూర్పు నియోజకవర్గానికి సంబంధించి తుది ఫలితం గంటలోపే వెల్లడయ్యే అవకాశం వుంది. అలాగే భూపాలపల్లి నియోజకవర్గానికి సంబంధించి 23 రౌండ్ల ఓట్ల లెక్కింపు జరగాల్సి వుండడంతో తుది ఫలితం ఆలస్యంగా వెల్లడి కానుంది. అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలోని 5 ఈవీఎంలను లాటరీ పద్ధతిన ఎంపిక చేసి వీవీ ప్యాట్ల స్లిప్పులను లెక్కించనున్నారు. వీవీ ప్యాట్ స్లిప్పుల లెక్కింపును రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలోనే బ్లాక్ కవర్లలో భద్రపరిచి సీల్ చేస్తారు. కౌంటింగ్ ప్రక్రియ మొత్తాన్ని వీడియోగ్రఫీ చేయనున్నారు. కౌంటింగ్ కేంద్రాల్లోకి సెల్‌ఫోన్‌లను అనుమతించడం లేదు. కౌంటింగ్ కేంద్రాల వద్ద 144 సెక్షన్‌ను అమలు చేస్తున్నారు. భారీ బందోబస్తును పోలీసు అధికారులు ఏర్పాటు చేశారు.

నియోజకవర్గం	పోలింగ్ శాతం	పోలింగ్ బూత్‌లు	రౌండ్లు
వరంగల్ తూర్పు	66.74	230	17
వరంగల్ పశ్చిమ	56.59	244	18
వర్ధన్నపేట (ఎస్సీ)	80.23	278	20
నర్సంపేట	87.87	283	21
పరకాల	84.61	239	17
ములుగు	80.76	303	22
భూపాలపల్లి	82	317	23
పాలకుర్తి	86.88	294	21
స్టేషన్‌ఘన్‌పూర్ (ఎస్సీ)	86.40	290	21
జనగామ	85.70	277	20
డోర్నకల్	87.73	256	18
మహబూబాబాద్	82.34	283	20

నేడు మండల కేంద్రాల్లో 144 సెక్షన్ అమలు

నవతెలంగాణ-వర్ధన్నపేట

2023 సాధారణ ఎన్నికల్లో భాగంగా ఆదివారం ఎన్నికల కౌంటింగ్ ఉన్నందున మండల వ్యాప్తంగా 144 సెక్షన్ అమల్లో ఉంటుందని ఎస్సై బి.ప్రవీణ్‌కుమార్ అన్నారు. శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ మండల ప్రజ లందరు ఆదివారం ఎలాంటిర్యాలీలు బాణసంచా పేల్చడం చేయకూడదన్నారు.ఎలక్షన్ కమిషన్‌ఆదేశాల మేరకు మండల మంతా 144సెక్షన్ విధించబడుతుందన్నారు. కావున ఎలాం టి ర్యాలీలకు, డీజేలాకు, బాంబులు పేల్చడానికి, నలు గురి కంటే ఎక్కువమంది గుమికూడడం నిషేధమన్నారు. 24 గంటల తర్వాత పర్మిషన్ తీసుకొని సంబరాలు చేసు కోవచ్చునన్నారు.

శాయంపేట : నేడు ఆదివారం సార్వత్రిక ఎన్నికల కౌంటింగ్ ఫలితాలను పురస్కరించుకొని ఎన్నికల కమి షన్ ఆదేశాల మేరకు శాయంపేట మండలంలో 144 సెక్షన్ అమలులో ఉంటుందని ఎస్సై దేవేందర్ తెలిపా రు. మండల కేంద్రంలోని పోలీస్‌స్టేషన్లో శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ మండలంలో విజయోత్సవ ర్యాలీలకు, డీజీలకు, బాణాసంచా కాల్పులకు అనుమతి లేదని స్పష్టంచే శారు. నలుగురికి మించి ఎక్కువ మంది గుమికూడడం నిషేధించబడిందని, 24 గంట ల తర్వాత పర్మిషన్ తీసుకొని సంబరాలు చేసుకోవచ్చని ఎస్ఐ దేవేందర్ సూచించారు.

డీజేలకు ర్యాలీలకు పర్మిషన్ లేదు

హనుమకొండ చౌరస్తా : ఎన్నికల కమిషన్ ఆదేశా ల మేరకు నేడు అసెంబ్లీ ఎన్నికల ఫలితాల వెల్లడి నేప థ్యంలో కేయూ పోలీసుస్టేషన్ పరిధిలో 144 సెక్షన్ అమలు చేస్తున్నట్లు కేయూసీ సీఐ అబ్బయ్య తెలిపారు. ఎలక్షన్ కమిషన్ అనుమతి లేకుండా ఎలాంటి ర్యాలీ, డీజెలుగాని, బాణసంచా కాల్చడంగాని చేయ కూడదు. నలుగురి కంటే ఎక్కువ మంది గుమికూడి ఉండరా దు. ఫలితాల తరువాత ఎలక్షన్ కమిషన్ అనుమతితో మాత్ర మే విజయోత్సవాలు ర్యాలీ నిర్వహించుకోవలెను నిబంధ నలు అతిక్రమించి వారిపై కఠినచర్యలు తీసుకోబడును సీఐ తెలిపారు.

విజయోత్సవ ర్యాలీలు, వేడుకలపై నిషేదం

నెక్కొండ : ఆదివారం తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు వెలువడనున్నందున నియోజకవర్గంలో ప్రజలందరు ఎటువంటి విజయోత్సవ ర్యాలీలు, విజ యోత్సవ వేడుకలు నిషేధించినయిన ఎట్టి పరిస్థితుల్లో జ రుపుకోరాదని నెక్కొండ సర్కిల్ ఇన్స్పెక్టర్ హతిరామ్ చెప్పారు. ఎలక్షన్ కోడ్,144 సెక్షన్ అమలులో ఉన్నందు న పార్టీ శ్రేణులు కార్యకర్తలు వేడుకలకు దూరంగా ఉం డాలని సూచించారు. ఫలితాలు వెలువడైన అనంతరం బాణాసంచా పేల్చడం, డిజే సౌండ్సు అనుమతి లేదన్నారు. ఎటువంటి సాంస్కతిక కార్యక్రమాలు చేయరాద ని, గుంపులు గుంపులుగా తిరగరాదని, బైకుర్యాలీలు, ఇతరాత్ర ఎటువంటివి చేపట్టారా దన్నారు. గెలిచిన పార్టీ అభ్యర్థులు, కార్యకర్తలు, అభిమానులు విజ్ఞత పాటించాలని, ఓటమి చెందిన పార్టీ అభ్యర్థుల, కార్యక ర్త ల అభిమానుల ఇళ్ల ముందు ఎటువంటి కవ్వింపు చర్యల్లో పాల్గొనారదన్నారు. నియమాలను ఉల్లంఘిస్తే చట్ట రీ త్యా కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.

విజయోత్సవ ర్యాలీలు వేడుకలు నిషేధం

దామెర : తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు నేడు వెలువడనున్నందున ఎలక్షన్ కోడ్ అమ లులో ఉన్నందున దామెర మండలంలోని ప్రజలందరూ ఎటువంటి విజయోత్సవ ర్యాలీలు గాని వేడుకలు గానీ నిర్వహించరాదని బాణసంచాకాల్చరాదని' డిజేలు పెట్టడం' ర్యాలీలు' బైక్ ర్యాలీలు చేపట్టరాదని గెలిచిన పార్టీలు కార్యకర్తలు, అభిమానులు విజ్ఞత పాటించాలని ఓటమి చెందిన పార్టీ అభ్యర్థుల కార్యకర్తల ఇండ్ల ముం దు ఎటువంటి కవ్వింపు చర్యలకు పాల్పడ రాదని తెలు పుతూ పూర్తిగా 144సెక్షన్ అమలులో ఉన్నందున ని యమాలను ఉల్లంఘించిన వారిపై చట్టరీత్యా కఠిన చ ర్యలు తీసుకొనబడతాయని ఎస్సై రాజేందర్ తెలిపారు.

విజయోత్సవ ర్యాలీలకు అనుమతి లేదు

పర్వతగిరి : నేడు వెలువడే అసెంబ్లీ ఎన్నికల ఫలితాల అనంతరం మండలం లో ర్యాలీలు చేసుకోవ డానికి ఎలాంటి అనుమతి లేదని ఎస్సై ఇమ్మడి వీరభద్ర రావు తెలిపారు.ఎలక్షన్ కమిషన్ ఆదేశాల మేరకు మండలమంతా 144 సెక్షన్ విధించబడుతు న్నందున ఎలాంటి ర్యాలీలకు, డీజే లు, బాంబులు పేల్చడానికి ఎలాంటి అనుమతి లేదని అన్నారు. అంతే కాకుండా నలుగురి కంటే ఎక్కువమంది గుమి కూడడం నిషేధించబడినదన్నారు.24 గంటల తర్వాత అనుమతి తీసుకొని సంబరాలు చేసుకోవచ్చని తెలిపారు.

ఆత్మకూర్ : శాసన సభ ఎన్నికల ఫలితాలు ఆదివారం వెలువడునున్న సందర్భంగా మండలంలో 144 సెక్షన్ అమలులో ఉంటుందని సీఐ రవిరాజు తెలిపారు.ఈ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ఉండేందుకు రాష్ట్ర ఎన్నికల కమీషన్ ఆదేశాల మేరకు మండలంలో 144 సెక్షన్ వి ధించబడింది, కావున ర్యాలీలు, డీజే శబ్దాలు, బాణాసం చాలు పేల్చడం, నలుగురు కంటే ఎక్కువమంది గుమి గుడడం నిషేధించబడింది. 24 గంటల తర్వాత పర్మిషన్ తీసుకొని సంబరాలు చేసుకోవాలని సీఐ తెలిపారు. వ్యక్తిగతంగా కించపరిచే ప్రసంగాలు చేయడం నిషేదం ,ఎన్నికల కమిషన్ ఆదేశాలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని సిఐ హెచ్చరించారు.

ఎన్నికల కౌంటింగ్ కేంద్రం వద్ద పటిష్ట భద్రత ఏర్పాట్లు : డీఎస్పీ రాములు

నవతెలంగాణ-భూపాలపల్లి

నేడు శాసనసభ ఎన్నికల ఓట్ల లెక్కింపు సందర్భంగా పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసినట్లు భూపాలపల్లి డిఎస్పీ ఏ. రాములు తెలిపారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఓట్ల లెక్కింపు సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా మూడంచెల భద్రత నిర్వహిస్తు న్నామని తెలిపారు. సభలు, సమావేశాలు, విజయోత్సవ ర్యాలీలు నిర్వహించకూడదని తెలిపారు. నిబంధనలను ఉల్లంఘించే వారిపై చట్టపరమైన చర్యలు తీసు కుంటామని తెలిపారు. శాసన సభ ఎన్నికల కౌంటింగ్ సంధర్భంగా ఆయా పార్టీల నాయకులు, కార్యకర్తలు మరియు జిల్లా ప్రజలు ఎలక్షన్ కమిషన్ ఆఫ్ ఇండియా గైడ్లైన్స్ (క్రిందిసూచనలు) పాటించి జిల్లా పోలీస్ వారికి సహకరించాలని డిఎస్పీ తెలిపారు. ఎలక్షన్ కమిషన్ ఆఫ్ ఇండియా ఆదేశాల మేరకు రేపు భూపాలపల్లి శాసన సభ ఎన్నికల కౌంటింగ్ జరిగే సింగరేణి మినీ ఫంక్షన్ హాల్లో ఉందన్నారు. లక్షన్స్ కమీషన్ ఆఫ్ ఇండియా సూచించినా గైడ్లైన్స్‌నుపాటించి పోలీస్ వారికి సహకరించాలని డిఎస్పీ కోరారు.

ఎంజీఎం హైస్కూల్‌లో ఘనంగా ఫ్లవర్స్ డే వేడుకలు

నవతెలంగాణ-గణపురం



మండలంలోని చెల్పూర్ గ్రామంలోని ఎంజీఎం హై స్కూల్ లో శనివారం ఫ్లవర్స్ డే వేడుకలను ఘనంగా జరుపు కున్నారు. విద్యార్థిని, విద్యార్థులు ఉపాధ్యాయినిలు ప్రకృతిలోని వివిధ రకాల పువ్వులను సేకరించి వాటి ఆకతులను, రంగులను తెలియజేస్తూ నిజ జీవితంలో మానవాళికి వాటి ప్రాధాన్యతను వివరించారు. ప్రైమరీ విద్యార్థులు పూల వేషధారణలతో, నత్య ప్రదర్శనలు చేసి, వివిధ అభినయాలు, ప్రదర్శిస్తూ ఆద్యంతం కన్నుల పండుగగా నిర్వహించారు.ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ గ్యాదంగి సతీష్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి ఒకరకమైన పువ్వు కావున విద్యార్థులందరూ ఈ ప్రపంచాన్ని అందమైన తోటగా మార్చండి, అదేవిధంగా పువ్వుల యొక్క రంగులు అవి వికసించినప్పుడు వెదజల్లే పరిమళం మాదిరి చైతన్యంతో, నేటి సమాజంలో అత్యున్నత శిఖరాలు అధిరోహించి మీ కీర్తిని పతాక స్థాయికి చేరేటట్లు కషి చేయండని తెలియజేశారు.

ఈకార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు గ్యాదంగి తిరుపతి, గ్యాదంగి రమాదేవి, సిలువేరు శ్రీనివాస్, ప్రిన్సిపల్ మధుకర్ ఉపాధ్యాయినిలు, సిని, వాణి, ఝాన్సీ, హీనా, లక్ష్మి , శ్వేత, కాళేశ్వరి తదితరులు పాల్గొన్నారు.



హేమాచలుడి సేవలో మాజీ మంత్రి జలగం

నవతెలంగాణ-మంగపేట

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ పంచాయితీరాజ్ శాఖ మాజీ మంత్రి జలగం ప్రసాదరావు మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన మల్లూరు హేమాచల లక్ష్మీ నరసింహ స్వామి సేవలో తరించారు. శనివారం ఆలయానికి వచ్చిన ప్రసాదరావు స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు స్వామి వారి శేష వస్త్రాలు, తీర్థ ప్రసాదాలు ప్రసాదరావు కుటుంబ సభ్యులకు అందించి అనంతరం ఆలయ చరిత్ర, విశిష్టతను వారికి వివరించారు.

ఎలక్షన్ కమీషన్ ఆదేశాలు పాటించాలి : ఎస్సై

నవతెలంగాణ-మంగపేట



ఎన్నికల ఫలితాల వేల ఎలాంటి అవాంచనీయ సం ఘటనలు చోటు చేసుకోకుండా ఉండేందుకు ఎలక్షన్ కమీషన్ విధించిన ఆదేశాలను ప్రతి ఒక్కరు తప్పక పాటించాలని ఎస్సై గోదరి రవికుమార్ అన్నారు. శనివారం స్థానిక పోలీస్‌స్టేషన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఓట్ల లెక్కింపు వరకు వరకు 144 సెక్షన్ అమలులో ఉంటుందన్నారు.ఎలక్షన్ కమిషన్ ఆదేశాలు లేకుండా ర్యాలీలు నిర్వహించరాదని, డిజెలు ఉపయోగించరాదని, బాణాసంచా పేల్చ కూడదని హెచ్చరించారు. నలుగురికంటే ఎక్కువ మంది గుమిగూడి ఉండరాదని, రెచ్చగొట్టే ప్రసంగాలు చేయరాదని సూచించారు. ఎన్నికల ఫలితాల అనంతరం చేసే విజయోత్సవ ర్యాలీలకు ఎలక్షన్ కమిషన్ అనుమతి తప్పనిసరని తెలిపారు. ఇట్టి నిబంధనలను ఎవరు ఉల్లంఘించినా చట్టరీత్యా కఠినమైన చర్యలు తీసుకుంటామని రవి కుమార్ హెచ్చరించారు.

ముక్తీశ్వరస్వామి దేవస్థానానికి రూ.3.32 లక్షల ఆదాయం



నవతెలంగాణ-మహదేవ్‌పూర్

కార్తీక మాసం శని త్రయోదశి సందర్భంగా కాళేశ్వర ముక్తీశ్వరస్వామి దేవస్థానంలో రూ.మూడు లక్షల 32వేల250 ఆదాయం సమకూరింది. సుమారు 20 వేల మంది భక్తులు శ్రీ కాళేశ్వర ముక్తేశ్వర స్వామి వారిని దర్శించుకున్నారు. అభిషేకాలు 130, కాలసర్ప దోష పూజలు 101, నవగ్రహ పూజలు 154, కుంకుమార్చనలు 73 మొదలగు పూజల ద్వారా, లడ్డూ పులిహోర ప్రసాదాల అమ్మకం ద్వారా రూ.75 వేల ఆదాయం దేవస్థానానికి వచ్చిందని ఈవో మహేష్ తెలిపారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు

చిన్నారులకు, గర్భిణీలకు టీకాలు

నవతెలంగాణ-మహదేవ్‌పూర్



మండలంలోని అంబట్ పల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో శనివారం సూరారం ఆరోగ్య ఉప కేంద్రం ఆధ్వ ర్యంలో రాపల్లికోట ఎనకపల్లి గ్రామాల్లో గర్భిణిలకు, చిన్న పిల్లలకు టీకాలు వేయడం జరిగింది. ఈకార్యక్రమంలో డాక్టర్ విజయకుమార్ హెల్త్ అసిస్టెంట్, సత్యనారాయణ, ఎఎన్ఎంలు శైలజ, ఆశ వర్కర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

కొయ్యూరు అమరత్వానికి 24 ఏళ్లు..







అగ్రనేతల ఆశయ సాధనలో.. ప్రతి ఏటా పీఎల్ జీఏ వారోత్సవాలు..

అప్రమత్తమైన పోలీస్ యంత్రాంగం.

నవతెలంగాణ-మల్హర్‌రావు

భారత విప్లవ ఉద్యమ చరిత్రలో కొయ్యూరు భారీ ఎకౌంటర్ మావోయిస్టు పార్టీకి తీరని నష్టం తెచ్చి పెట్టింది. శ్రీకాకుళ, నక్సల్బరి రైతాంగ గెరిల్లా పోరాటంలో పదుల సంఖ్యలో జరిగిన నష్టాలను అధి గమించి, స్పెషల్ జోన్ కమిటీలను ఏర్పాటు చేసుకొని రెడ్ ఆర్మీవైపు అడుగులు వేస్తున్న సమ యంలో మావోయిస్టు పార్టీకి మూల స్తంభాల్లాంటి నల్లా ఆదిరెడ్డి, సంతోష్ రెడ్డి, శీలం నరేష్ లాంటి ముఖ్య నాయకులు ఒకే చోట చిట్టి ఎన్‌కౌంటర్‌లో ప్రాణాలు కోల్పోయారు. డిసెంబర్ 2 విప్లవకార్లకు, విప్లవ సానుభూతిపరుల గుండెల్లో విషాదం రోజుగా మిగిలిపోయింది. మావోయిస్టు పార్టీ అవసరాల కోసం బెంగళూరులో ఉన్న ఆ ముగ్గురిని హెలికాప్టర్‌లో తర లించి మంథని- కాటారం మధ్యలో ఉన్న కొయ్యూరు ఆడవీలో చంపినట్లు పలు సందర్భాల్లో మావోయిస్టు పార్టీ నాయకులతో పాటు ప్రజా సంఘాలు తెలిపాయి. ఆ ముగ్గురి ఆమరత్వానికి గుర్తుగా మావోయిస్టు పార్టీ ప్రతిఏటా పీపుల్స్ గేరిల్ల ఆర్మీ వారోత్సవాలను నిర్వహిస్తుంది. అమరవీరుల ఆశయాలను ప్రజల మధ్యకు తీసుకెళ్లి పార్టీని మరింత బలోపేతం చేసేందుకు ఈ వేడుకలను డిసెంబర్ 2 నుండి 9 వరకు వరుసగా జరుపుతున్నారు. 2004 ఉమ్మడి ఆం ధ్రప్రదేశ్‌లో అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ రాజ శేఖర్‌రెడ్డి పిలుపుమేరకు శాంతి చర్చలు జరిగాయి.

పల్లె గుండెల్లో తూటా గాయం..


మూడు దశాబ్దాల కిందట సమ సమాజాన్ని స్థాపించే లక్ష్యంతో నక్స లైట్లు శాంతి భద్రతల పేరిట పోలీసుల మధ్య సాగిన సాయుధ పోరులో పల్లెలు సమీదలయ్యాయి. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో ఆనాటి ఘటనలు చెరిగిపోని జ్ఞాపకాలను మిగిల్చాయి. మావోయిస్టు పార్టీ పీపుల్స్ లిబరేషన్ గెరీల్లా (పీఎల్‌జీవో) వారోత్సవాలను ఇప్పుడు నిర్వహిస్తోంది. ఉమ్మడి కరీంనగర్ జిల్లా, ప్రస్తుతం భూపాలపల్లి జిల్లా మల్హర్ మండలంలోని కొయ్యుర్ అటవీప్రాంతంలో 1999 డిసెంబర్ 2న జరిగిన ఎన్‌కౌంటర్‌లో మావోయిస్టు పార్టీ కేంద్రకమిటీ సభ్యులు, అగ్రనేతలు ఎన్‌కౌంటర్ అయ్యారు. ఈ ఎన్‌కౌంటర్ స్మరించుకుంటూ పీఎల్‌జీఏ వారోత్సవాలు మావోయిస్టు పార్టీ నిర్వహిస్తోంది. సరిగ్గా 24 ఏళ్ల కిందట జరిగిన ఈ ఎన్‌కౌంటర్‌లో రాజన్న సిరిసిల్ల వీర్నపల్లి మండలం గర్జనపెల్లికి చెందిన సింగం లక్ష్మీరాజాం పశువుల కాపరి(21) మరణించారు. అగ్రనేతలతో ఎన్‌కౌంటర్ అయిన లక్ష్మీ రాజాం పశువుల కాపరి మాత్రమే. పల్లె గుండెలపై నాటి తూటా కూడా గాయం ఇంకా పలుపుతోంది. ఓ పశువుల కాపరి మావోయిస్టు అగ్రనేతలతో ఎన్‌కౌంటర్ కావ డం అప్పట్లో తీవ్ర చర్చనీయాంశంగా మారింది.

శీలం నరేశ్ కు సిరిసిల్లతో అనుబంధం..

కొయ్యూర్ మృతుల్లో మరో అగ్రనేత శీలం నరేశ్ అలియాస్ మురళి జగిత్యాల వాసికాగా సిరిసిల్ల పాలిటెక్నిక్ కళాశాలలో (అగ్రహారంలో) చదువు తున్నాడు. ఆయన సోదరుడు సిరిసిల్ల సెస్‌లో ఉద్యోగం చేసి రిటైర్డ్ అయ్యాడు. సిరిసిల్లలో శీలం నరేశ్ మిత్రులు చాలా మంది ఉన్నారు. కొయ్యూర్ ఎన్‌కౌంటర్ సిరిసిల్ల ప్రాంతంలో కలకలం సృష్టించింది. ఆ ఎన్‌కౌంటర్‌లో అగ్రనేతలు ముగ్గురు మరణించగా రాజన్న సిరిసిల్లకు చెందిన పశువుల కాపరి లక్ష్మీరాజాం మరణించడం చర్చకు దారి తీసింది.

మొదటి రోజే మద్యం ధరలకు రెక్కలు





క్వార్టర్ సీసాకు రూ.20 అదనంగా వసూలు

జాడలేని ఎక్సైజ్ అధికారులు

నవతెలంగాణ-ఏటూరు నాగారం ఐటిడిఏ

నూతనంగా ఏర్పడిన మద్యం షాపుల్లో మొదటి రోజే మద్యానికి రెక్కలు రావడంతో మద్యం తాగక ముందే మత్తెక్కుతుందని మందుబాబులు లబోదిబో మంటున్నారు. ములుగు జిల్లా ఏటూరునాగారం మండల కేంద్రంలో గతంలో కొనసాగిన భవనంలోనే తిరిగి నూతనంగా మద్యం షాపులను ఏర్పాటు చేశారు. మరొక షాపును పక్కనే ఏర్పాటు చేసుకున్నారు. గత రెండు నెలల క్రితం టెండర్ల ద్వారా మద్యం షాపులను దక్కించుకున్న యాజమాన్యం షాపుల గెజిట్ నెంబర్లు, షాపుల పేర్లు, నిబంధనలను పూర్తిగా అందరికి కనిపించేలా ఏర్పాటు చేసుకున్న తర్వాతనే మద్యాన్ని విక్రయించాల్సి ఉంది. కాని ఎలాంటి బోర్డులు గెజిట్ నెంబర్లు లేకుండానే మద్యం షాపును కొనసాగిస్తున్నారు. ఇదిలా ఉండగా ఎన్నికల నేపథ్యంలో గతనెల 28 నుంచి 30వ తేదీ వరకు ఎన్నికల కోడ్‌లో భాగంగా మద్యం షాపులను సీజ్ చేసి మూసివేశారు. నూతనంగా ఏర్పాటు చేసే క్రమంలో యజమానులు ఎక్సైజ్ పాలసీ నిబంధనలను పాటించాల్సి ఉంది. కానీ వాటిని గాలికి వదిలేసి వారు ఇష్టానుసారంగా మద్యాన్ని అమ్ముకుంటున్నారు.

క్వాటర్‌ర్ సీసా పై రూ.20 అదనంగా వసూలు

మొదటి రోజే వైన్స్ యాజమాన్యం వారి దందాను మూడు పువ్వులు ఆరుకాయలు అన్నచందంగా ప్రారంభించింది. ఎమ్మార్పీ ధర కంటే రూ.20 అదనంగా వసూలు చేస్తూ మందుబాబులను దోచుకుంటున్నారు. బీర్లకు కూడా రూ.20లు అదికం చేసి విక్రయిస్తున్నారు. మూడు రోజులుగా వెలవెలబోయిన బెల్టు షాపు విక్రయిదారులు క్యూలుకట్టారు. క్వార్టర్ మద్యంసీసాపై రూ.20 వైన్స్ యాజమాన్యం తీసుకుంటే బెల్ట్ షాప్ దారులు మరో రూ.20 అదనంగా వసూలు చేస్తూ ఊర్లలో దోచు కుంటున్నారు. అందులోను మూడు రోజులపాటు మూసివేసి ఉండడం వల్ల దీనినే అదును చూసుకొని మద్యం యజమానులు క్యాష్ చేసు కుంటున్నారు.

మత్తువీడని ఎక్సైజ్ అధికారులు

మద్యం దుకాణాలను తెరిపించే క్రమంలో నిబంధనలను పాటించే విధంగా చూడాల్సిన ఎక్సైజ్ అధికారు లు ఇంకా ఎన్నికల మత్తులోనే ఉండిపోయారు. దీని వల్ల మద్యం ప్రియుల జేబులకు చిల్లులు పడు తున్నాయి. ఈవిషయంపై ఉన్నతాధికారులు స్పందించి చర్యలు చేపట్టాలని స్థానికులు డిమాండ్ చేశారు.

అమ్మకాలను పరిశీలిస్తాం: ఎక్సైజ్ సీఐ ఫకీర

ఈవిషయంపై ఎక్సైజ్ సీఐ ఫకీరను వివరణ కోరగా ఈవిషయాన్ని పరిగణలోకి తీసుకొని విచారణ చేపడుతామని, నిబంధనలను ఉల్లంఘిస్తే షాపులు సీజ్ చేస్తామని వెల్లడించారు.

నేషనల్ స్కాలర్‌షిప్ పరీక్ష హాల్ టికెట్లు

జిల్లా విద్యాశాఖ అధికారి వాసంతి



నవతెలంగాణ-వరంగల్

నేషనల్ మీన్స్ కంమెరిట్ స్కాలర్షిప్ ఈనెల 10వ తారీఖు రాయబోయే విద్యార్థులకు http://bse.telangana.gov.in వెబ్ సైట్ ద్వారా హాల్ టికెట్లు డౌన్లోడ్ చేసుకోవచ్చని వరంగల్ జిల్లా విద్యా శాఖ అధికారి వాసంతి పేర్కొన్నారు. పరీక్ష సమయం ఉదయం 9:30 నుండి మధ్యాహ్నం 12 :30 గంటల వరకు పరిక్ష నిర్వహించనున్నారు. గత సంవత్సరంలో పరీక్ష రాసి ఎంపికైన విద్యార్థులు నేషనల్ మీన్స్ కం మెరిట్ స్కాలర్షిప్ పోర్టల్‌లో ఈనెల 31లోగా వివరాలు నమోదు చేసుకోవాలని పేర్కొన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు, నేషనల్ స్కాలర్షిప్, బయోమెట్రిక్ చేసుకొనుటకు జిల్లా మేనేజర్ రాజ బోయిన లావణ్య 72177 38063 నంబర్‌ను సంప్రదించాలి.

రాజ్యాంగ రక్షణ, హక్కుల సాధనకు ఉద్యమం

- కేవీపీఎస్ జిల్లా అధ్యక్షుడు ఓరుగంటి సాంబయ్య
- 'ఛలో ఢిల్లీ' ధర్నాకు తరలిన నాయకులు



నవతెలంగాణ-కాజీపేట

భారత రాజ్యాంగ రక్షణ, దళిత హక్కుల సాధన కొరకు ఈనెల 4న ఢిల్లీ జంతర్ మంతర్ వద్ద జరిగే ధర్నా కార్యక్రమానికి వరంగల్ రైల్వే స్టేషన్ నుండి హనుమకొండ కేవీపీఎస్ జిల్లా నాయకులు శనివారం తరలి వెళ్లారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు ఓరుగంటి సాంబయ్య మాట్లాడుతూ కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిననాటి నుండి రాజ్యాంగ హక్కులపై దాడులు తీవ్రతరమయ్యాయన్నారు, రాజ్యాంగం కల్పించిన హక్కులు అట్టడుగు వర్గాలైన దళితులు, గిరిజనులు, మహిళలు, మైనార్టీలకు దూరమవుతున్నాయని, బీజేపీ ప్రభుత్వం రిజర్వేషన్లు సామాజిక న్యాయానికి తూట్లు పొడుస్తున్నాయని, భారత రాజ్యాంగం స్థానంలో మనుధర్మ శాస్త్రాన్ని అమలు చేయాలని బీజేపీ చూస్తుందన్నారు, కేంద్ర అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాడడానికి ధర్నా కార్యక్రమానికి తరలివెళ్లడం జరిగిందన్నారు.

బాధిత కుటుంబానికి సూర్యోదయ ట్రస్ట్ చేయూత



నవతెలంగాణ-శాయంపేట

మండలంలోని పెద్దకోడెపాకకు చెందిన రాజోలు రాజవీరు ఇటీవల మృతిచెందగా గ్రామానికి చెందిన కోమనేని రఘు, సామాజిక సేవకుడు అమ్మ అశోక్, ఉమేష్‌లు సూర్యోదయ ట్రస్ట్ చైర్మన్ కనకం జయసూర్యకు వివరించారు. జయసూర్య వెంటనే స్పందించి శనివారం బాధిత కుటుంబాన్ని సందర్శించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపి 50కేజీలబియ్యం,రూ.2 వేల సామాగ్రిని అందించారు.

సాహిత్య ఉత్సవాలకు సామలకు ఆహ్వానం

నవతెలంగాణ-కాశిబుగ్గ

శ్రీశ్రీకళావేదిక ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ప్రపంచ తెలుగు సాహిత్య కళాఉత్సవాలకు కాశిబుగ్గ ప్రాంతానికి చెందిన శ్రీసాయి విజ్ఞాన భారతి హైస్కూల్ కరస్పాండెంట్ డాక్టర్ సామల శశిధర్ రెడ్డికి ఆహ్వానం అందింది. ఈ సందర్భంగా శనివా రం కాశిబుగ్గలోని పాఠశాలలో ఏర్పాటు చేసిన స మావేశంలో శశిధర్‌రెడ్డి మాట్లాడుతూ ఏపీలోని తాడేపల్లిగూడెంలో ఈనెల 16,17వ తేదీల్లో ప్రపంచ కవితోత్సవం, సాహిత్య సదస్సులు కల ప్రదర్శనలు పుస్తక ఆవిష్కరణ లు ప్రదర్శనలు సాహిత్య సాంస్కృతిక కార్యక్రమాల ద్వారా ప్రపంచ రికార్డును కైవసం చేసుకోనుందని శశిధర్‌రెడ్డి తెలిపారు.

నేడు ఓట్ల లెక్కింపు : కలెక్టర్ ప్రావీణ్య





నవతెలంగాణ-వరంగల్

శాసనసభ ఎన్నికల ఫలితాలు ఆదివారం వెలువబడునున్నాయని వరంగల్ జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ ప్రావీణ్య అన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మా ట్లాడుతూ సిబ్బందికి మూడవ ర్యాండమై జేషన్ ఆఫ్ పోలింగ్ ఆదివారం ఉదయం 5 గంటలకు అబ్జర్వర్లు, రిటర్నింగ్ అధికారుల సమక్షంలో నిర్వహించడం జరుగుతుందని, శనివారం రెండవదఫా శిక్షణ అందజేయడం జరిగిందని, కౌంటింగ్ సూపర్‌వైజర్లు, కౌంటింగ్ అసిస్టెంట్లు మెక్రో అబ్జర్వర్లకు కౌంటింగ్ ప్రక్రియపై శిక్షణ ఇచ్చామని అన్నారు. వరంగల్ (తూర్పు), నర్సంపేట, వర్ధన్నపేట నియోజకవర్గాలకు సంబంధించి కౌంటింగ్ హాల్ లను ఎనుమాముల మార్కెట్‌లోని గోడౌన్ నెం 17 వద్ద ఇప్పటికే పటిష్ట ఏర్పాట్లు చేయడం జరిగిందని, కౌంటింగ్ హాల్‌లో సీసీ కెమెరాలను అమర్చడం జరిగిందని, ఎన్నికల సంఘం సూచిం చిన నిబంధనల మేరకు 14 టేబుల్స్‌పైన లెక్కింపు ప్రక్రియ కొనసాగుతుందని,అదనంగా పోస్టల్ బ్యాలెట్‌ను లెక్కించడానికి ప్రతి 500 పోస్టర్ బ్యాలెట్స్‌కు ఒకకౌంటింగ్ టేబుల్ ఏర్పాటు ఉంటుందని, ప్రతిఒక టేబుల్‌కు ఒకకౌంటింగ్ ఏజెంట్ ఉంటారని, వారికి ఆర్‌ఓ ద్వారా గుర్తింపుకార్డులు అందజేయడం జరిగిందని, పోలింగ్ ఏజెంట్స్, సిబ్బందికి వేరు వేరు ప్రవేశ ద్వారాల నుండి అనుమతించ బడునని, జిల్లాలో ని 3 నియోజకవర్గాల ఓట్ల కౌంటింగ్‌కోసం సుమారు 250 మంది అధికారులు విధి నిర్వహణలో ఉంటారని, ప్రతి టేబుల్‌కు ఒకసూక్ష్మ పరిశీలకుడు, ఒక కౌంటింగ్ సూపర్‌వైజర్, కౌంటింగ్ అసిస్టెంట్ ఉంటారని అన్నా రు. సెక్యూరిటీ పరిశీలన అనంతరం ఉదయం 7గంటల కు లోపలికి అనుమతించబడతారని, అబ్జార్వర్, ఆర్‌ఓలు తప్ప ఎవరికీ కౌంటింగ్ హల్‌లోకి మొబైల్ ఫోన్ అనుమతి ఉండదని, బయట ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన మొబైల్ ఫోన్ డిపాజిట్ కౌంటర్ వద్ద అందజేసి లోపలికి రావాల్సి ఉంటుందని, పెన్ పెన్సిల్, పేపర్‌తప్ప ఏమి కూడా కౌంటింగ్ సెంటర్‌లోకి అనుమతించబడవని, భద్రతకు సంబంధించి పోలీస్ వారి సహకారం తో మూడంచెల భద్రత ఏర్పాటు చేయబడిందని తొలిఅంచెలో భాగంగా కార్లు, వాహనాలు అక్కడే పార్క్ చేయాల్సి ఉంటుందని, రెండవ అంచేలో స్టేట్ ఆర్మడ్ ఫోర్స్ (రాష్ట్ర బలగాలు) ఏర్పాటు ఉంటుందని, ఇక సెల్ ఫోన్ ఉందా లేదా తనిఖీ జరుగుతుందని ఎలాంటి వస్తువులు వెంట తీసు కువెళ్లడం లేదు అని ధవీకరణ జరిగిన తర్వాతే అనుమతిస్తారన్నారు.

మూడో అంచెలో కేంద్ర బలగాలు (సెంట్రల్ రిజర్వ్ ఫోర్స్) వారు కూడా తనిఖీ చేసిన తర్వాత లోపలికి అనుమతించ బడుతారని అన్నారు. ఉదయం 6 గంట ల కు ఆబ్జార్వర్, అభ్యర్థుల సమక్షం లో స్ట్రాంగ్ రూం తెరవడం జరుగుతుందని, ఉదయం 8 గంటలకు పోస్టల్ బ్యాలెట్ లెక్కింపు మొదలవుతుందని, తదుపరి తొలి రౌండ్ లెక్కింపు ప్రారంభమవుతుందని, అనంతరం రౌండ్‌ల వారిగా లెక్కింపు జరుగుతూ ఫలితాలు ఆర్ ఓ ధవీకరణ ద్వారా మీడియా కు అందజేయ బడతాయని, జిల్లా పరిధి నర్సంపేట 21రౌండ్‌లు, వర్ధన్నపేట 20 రౌండ్లు, వరంగల్ (తూర్పు) నియోజక వర్గానికి 17 రౌండ్ ల లెక్కిం పు జరుగుతుందని ఈ సందర్భం గా కలెక్టర్ తెలిపారు.ఈ సందర్భంగా జరుగుతున్న ఏర్పాట్లను కలెక్టర్ క్షేత్ర స్థాయి లో పరిశీలించి సమర్థ నిర్వ హణకు తగు సూచనలు చేశారు.

అంతకు ముందు సాధారణ ఎన్నికల పరిశీలకులు ఎస్. షణ్మగరాజన్ నర్సంపేట, వరంగల్ తూర్పు, వర్ధన్నపేట నియోజకవర్గాల్లో కౌంటింగ్ ఏర్పాట్ల ప్రక్రియను పరిశీలించారు.కలెక్టర్ వెంట ఆర్ ఓ లు షేక్ రిజవ్వాన్ బాషా, అశ్విని తానాజీ వాఖడే, కృష్ణవేణి తదితరులు ఎన్నికల అధికారులు ఉన్నారు.

వైన్స్‌ను మరొక ప్రాంతానికి తరలించాలని నిరసన



నవతెలంగాణ-కమలాపూర్

శివ వైన్స్‌ను మరొక చోటికి తరలించాలని స్థానికులు ఆందోళన చేశారు. శనివారం మండల కేంద్రంలో, ప్రభుత్వ ఆసుపత్రి ఎదురుగా నూతనంగా ఏర్పాటు చేస్తున్న శివ వైన్స్‌ను మరొక ప్రదేశానికి తరలించాలని వైన్స్ చుట్టుపక్కల ప్రాంతంలో నివసిస్తున్న ప్రజలు శనివారం వైన్స్ ముందు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జనావాసాల మధ్య వైన్స్‌ను ఏర్పాటు చేయడం సరియైనది కాదని, మహిళలు చిన్నపిల్లలు అధికంగా ఉన్న ఈప్రాంతంలో వైన్స్ ఏర్పాటు చేస్తున్న యాజమాన్యం ఇక్కడ రద్దు చేసుకొని మరొక ప్రదేశంలో ఏర్పాటు చేసుకోవాలని కోరారు.ఈ ప్రదేశంలో వైన్స్ ఏర్పాటు చేయడం వల్ల మద్యంప్రియులు అర్ధరాత్రి వరకు మద్యం సేవిస్తూ గల్లీలో తిరుగుతూ మహిళలకు చిన్న పిల్లలకు సామాన్య ప్రజానీకానికి ఇబ్బంది, కలిగించే ప్రమాదం ఉందని ప్రజలు అభిప్రాయపడ్డారు.అంతేగాకుండా వైన్స్ ఎదురుగానే ప్రభుత్వ ఆసుపత్రి ఉందని మద్యం ప్రియులు వైన్స్ నుండి మద్యాన్ని తీసుకువెళ్లి ఆసుపత్రి సమీప ప్రాంతంలో కూడా మద్యం సేవించి ఆసుపత్రి సిబ్బందికి, రోగులకు కూడా ఇబ్బంది కలిగించే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు.

సంబంధిత అధికారులు ఈ సమస్యపై స్పందించి వెంటనే తగు చర్య తీసుకోవాలని వైన్స్ షాప్ ను, మరొక ప్రాంతానికి తరలించాలని, వైన్స్ షాప్ చుట్టుపక్కల ప్రాంతపు ప్రజలు కోరారు.

పోలింగ్ సరళిపై ఎంపీపీ నివేదిక

నవతెలంగాణ-శాయంపేట



నవంబర్ 30న జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో శాయం పేట మండలంలోని 42 పోలింగ్ కేంద్రాలలో జరిగిన పోలింగ్ సరళి రిపోర్టును ఎంపీపీ మెతుకు తిరుపతిరెడ్డి భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డికి వివరించారు. భూపాలపల్లి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శనివారం ఎమ్మెల్యే గండ్రను ఎంపీపీ మెతుకు తిరుపతిరెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. మండలంలోని 24 గ్రామాల్లో 86శాతం పోలింగ్ జరగగా, మండలం నుండి బిఆర్‌ఎస్ పార్టీకి 4 వేల మెజారిటీ వస్తుందని వివరించారు. భూపాలపల్లి నియోజకవర్గంలో బీఆర్‌ఎస్ జెండా ఎగరవేయడం ఖాయమని ఎంపీపీ తెలిపారు. ఆయనవెంట వైస్ ఎంపీపీ రాంశెట్టి లతా లక్ష్మారెడ్డి, పార్టీ మండల అధ్యక్షులు గంగుల మనోహర్‌రెడ్డి, నాయకులు కొమ్ముల సదానందం, సంపత్ తదితరులు పాల్గొన్నారు.

గండ్ర గెలవాలని వైస్ ఎంపీపీ పూజలు

నవతెలంగాణ-శాయంపేట

సార్వత్రిక ఎన్నికల్లో ఎమ్మె ల్యే గండ్ర వెంకటరమణారెడ్డి గెలవాలని వైస్‌ఎంపీపీ రా మిశెట్టి లతాలక్ష్మారెడ్డి శనివారం రేగొండ మండలంలోని బుగులోని వెంకటేశ్వరస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. గుట్టపైన గండదీపం వద్ద దీపారా ధన చేసి అఖండ మెజారిటీతో గెలుస్తారని ధీమా వ్యక్తం చేశారు.





కే ఆర్ నాగరాజు గెలుపు కోసం పూజలు

పర్వతగిరి : వర్ధన్నపేట కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కేఆర్.నాగరాజు గెలుపు కోసం మండలంలోని వడ్లకొండలో శనివారం హనుమాన్ దేవాలయంలో పార్టీ నాయకులు అత్తి కుమారస్వామి, గ్రామఅధ్యక్షుడు బాల్లే రాజు, వార్డు సభ్యులు మేకల రమేష్, వల్లందాసు నర్సయ్య, నాయకులు మంద వెంకన్న, పంతంగి సంపత్, జుట్టుకొండ రమేష్ తదితరులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
జనగామ
ఆదివారం | డిసెంబర్ 3, 2023 | www.navatelangana.com

ఎస్టీ హాస్టల్ వార్డెన్‌ను సస్పెండ్ చేయాలి : ఎస్ఎఫ్ఐ

నవతెలంగాణ-స్టేషన్‌ఘనపూర్

విద్యార్థుల తల్లిదండ్రులతో మర్యాద లేకుండా వ్యవహరించిన గిరిజన బాలికల ఆశ్రమ ఉన్నత పాఠశాల వార్డెన్‌ను తక్షణమే సస్పెండ్ చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి యాకన్న రాథోడ్ డిమాండ్ చేశారు. శనివారం ఎస్ఎఫ్ఐ నాయకులు పాఠశాలను సందర్శించారు. ఓ విద్యార్థి తల్లిదండ్రులు తమ కూతురిని కలవడానికి రాగా, ఇష్టారీతిన వ్యవహరించిన వార్డెన్ తీరుపట్ల పై అధికారులకు ఫిర్యాదు చేస్తామన్నారు. గతంలో కూడా మెనూ ప్రకారం భోజనం పెట్టకుండా సమయపాలన పాటించడం లేదని అనేక ఆరోపణలు వచ్చాయన్నారు. ఈ విషయంలో డిటిడిఓ కూడా పాత్ర ఉందని ఆరోపించారు. పేద విద్యార్థుల పట్ల చిన్న చూపు చూడటం సరైంది కాదన్నారు. వెంటనే అధికారులు పర్యవేక్షణ చేసి చర్యలు తీసుకోవాలన్నారు. లేని పక్షాన విద్యార్థుల తల్లిదండ్రులతో కలిసి, పెద్ద ఎత్తున నిరసన చేపడతామని హెచ్చరించారు.



నేడు ఓట్ల లెక్కింపు - ఏర్పాట్లు పూర్తి

నవతెలంగాణ-జనగామ

నవంబర్ 30వ తేదీన జరిగిన శాసనసభ ఎన్నికల ఓట్ల లెక్కింపు నేడు (ఆదివారం) నిర్వహించనున్నారు. ఆదివారం ఉదయం ఎనిమిది గంటలకు స్థానిక వీబీఐటి ఇంజనీరింగ్ కళాశాలలో జనగామ జిల్లాలోని మూడు నియోజకవర్గాల ఓట్ల లెక్కింపు ప్రారంభం కానుంది. ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ శివలింగయ్య శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా సంబంధిత అధికారులకు పలు సూచనలు, ఆదేశాలు ఇచ్చారు.జనగామ జిల్లా వ్యాప్తంగా 2023 శాసన సభ ఎన్నికల్లో పోలైన ఓట్లు, లెక్కింపు వివరాలు జిల్లా వ్యాప్తంగా మొత్తం పోలింగ్ కేంద్రాలు 861. మొత్తం ఓట్లు 7,37,753. పోలైన ఓట్లు 6,36,949. ఓటింగ్ శాతం 86.33% నమోదైంది. నియోజకవర్గాల వారీగా పోలైన ఓట్లు. జనగామ సెగ్మెంట్ (98)మొత్తం పోలింగ్ కేంద్రాలు 277. మొత్తం ఓటు 2,37,108. పోలైన ఓట్లు 2,03,205. పోలింగ్ శాతం 85.70% స్టేషన్‌ఘన్పూర్ సెగ్మెంట్ (99 మొత్తం పోలింగ్ కేంద్రాలు 290. మొత్తం ఓటు 2,49,155. పోలైన ఓట్లు 2,15,260. పోలింగ్ శాతం 86.40%, పాలకుర్తి సెగ్మెంట్ (100) మొత్తం పోలింగ్ కేంద్రాలు 294. మొత్తం ఓట్లు 2,51,490. పోలైన ఓట్లు 2,18,484. పోలింగ్ శాతం 86.88% జనగామ జిల్లాలోని మూడు నియోజకవర్గాలు జనగామ, స్టేషన్ ఘన్పూర్, పాలకుర్తి ఓట్ల లెక్కింపు వివరాలు. జనగామ నియోజకవర్గం (98) టేబుల్లు 14, రౌండ్లు 20, స్టేషన్‌ఘన్పూర్ నియోజకవర్గం (99) టేబుల్లు 14, రౌండ్లు 21, పాలకుర్తి నియోజకవర్గం (100) టేబుల్లు14 రౌండ్లు 21.

ఓట్ల లెక్కింపుకు సర్వం సిద్ధం : ఆర్వో రోహిత్ సింగ్

నవతెలంగాణ-పాలకుర్తి

తెలంగాణలో జరిగిన సాధారణ ఎన్నికల్లో భాగంగా పాలకుర్తి నియోజకవర్గంలో జరిగిన ఎన్నికల్లో ఓట్ల లెక్కింపుకు సర్వం సిద్ధం చేశామని పాలకుర్తి నియోజకవర్గం ఎన్నికల రిటర్నింగ్ అధికారి రోహిత్ సింగ్ తెలిపారు. శనివారం రోహిత్ సింగ్ మాట్లాడుతూ పాలకుర్తి నియోజకవర్గం లోని 6 మండలాల్లో 294 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని తెలిపారు. రెండు లక్షల 51 వేల 490 మంది ఓటర్లకుగాను పురుషులు 125308, మహిళలు 126172, ఇతరులు పదిమంది ఉన్నారని తెలిపారు. రెండు లక్షల 18,484 మంది తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకున్నారన్నారు. ఓట్ల లెక్కింపు జనగామ మండలంలోని పెంబర్తి విద్యా భారతి ఇంజనీరింగ్ కళాశాలలో దిట్టమైన భద్రత సిబ్బందితో పాటు సిసి కెమెరాల నిఘాలో లెక్కింపు కేంద్రాలను ఏర్పాటు చేశామని తెలిపారు. ఓట్ల లెక్కింపుకు 14 టేబుల్ లతో పాటు ఒక పోస్టల్ బ్యాలెట్ టేబుల్ ఏర్పాటు చేశామని 21 రౌండ్లలో ఓట్లు లెక్కింపు పూర్తవుతుందని అన్నారు. ఓట్ల లెక్కింపుకు 225 మంది సిబ్బందిని నియమించామన్నారు. ఓట్ల లెక్కింపుకు వచ్చే ఏజెంట్లు ఐడి కార్డులు తీసుకుని రావాలని, ఓట్ల లెక్కింపు సిబ్బందితోపాటు ఏజెంట్లు ఉదయం 6 గంటలకే ఓట్ల లెక్కింపు కేంద్రానికి చేరుకోవాలని సూచించారు. సెల్ఫోన్లను అనుమతించబోమని తెలిపారు. లెక్కింపుకు ఏజెంట్లు సహకరించాలన్నారు.

పోలింగ్ శాతంలో రాయపర్తి ఫస్ట్, తొర్రూరు లాస్ట్

నవతెలంగాణ-పాలకుర్తి

తెలంగాణలో జరిగిన సాధారణ ఎన్నికల్లో భాగంగా నవంబర్ 30న జరిగిన ఎన్నికల్లో పాలకుర్తి నియోజకవర్గం లో 86.88% పోలింగ్ నమోదు కాగా, ఓటు హక్కును వినియోగించుకోవడంలో దేవరుప్పుల ఫస్ట్ నిలువగా తొర్రూరు లాస్ట్‌లో ఉన్నది. రాయపర్తి మండలంలో 45 వేల 75 మంది ఓటర్లకు గాను 41119 మంది ఓటర్లు తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకున్నారు. పురుషులు 20471, మహిళలు 20648 ఓటు హక్కును వినియోగించుకోవడంతో 91.22% పోలింగ్ నమోదు అయ్యింది. తొర్రూరు మండలంలో 66,285 మంది ఓటర్లు ఉండగా 53633 మంది ఓటు హక్కును వినియోగించుకున్నారు. పురుషులు 26257, మహిళలు 27371, ఇతరులు ఐదుగురు తమ ఓటు హక్కును వినియోగించుకోవడంతో తొర్రూరు మండలంలో 80.91 శాతం పోలింగ్ నమోదయింది. పాలకుర్తి మండలంలో 51 వేల 39 మంది ఓటర్లు ఉండగా 45,273 మంది ఓటు హక్కును వినియోగించుకున్నారు. పురుషులు 22765, మహిళలు 22508 ఓటు హక్కు వినియోగించు కోవడంతో 88.70 శాతం పోలింగ్ నమోదయింది. కొడకండ్ల మండలంలో 28050 మంది ఓటర్లు ఉండగా 24 వేల 192 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. పురుషులు 12,168, మహిళలు 12023 మంది తమ ఓటు హక్కును వినియోగించుకోవడంతో 86.25% పోలింగ్ నమోదయింది. పెద్ద వంగర మండలంలో 24990 మంది ఓటర్లకు గాను 21 వేల 633 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. పురుషులు 10907, మహిళలు 10776 మంది ఓటు హక్కును వినియోగించుకోవడంతో 86.57% కులింగ్ నమోదయింది. దేవరుప్పుల మండలంలో 36, 051 మంది ఓటర్లకు గాను 32వేల 634 మంది తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకున్నారు. పురుషులు 26575, మహిళలు 16059 మంది తమ ఓటు హక్కును వినియోగించుకోవడంతో 90.52% పోలింగ్ నమోదైంది.

ఘనపూర్ పీఠం దక్కేదేవరికో..?

- బీఆర్ఎస్, కాంగ్రెస్ మధ్యే తీవ్ర పోరు
- గెలుపుపై ఎవరిధీమా వారిదే...

నవతెలంగాణ-స్టేషన్‌ఘనపూర్

కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపి మూడు ప్రధాన పార్టీల అభ్యర్థులతో పాటు మరో 16 మంది శాసనసభ ఎన్నికల్లో పోటీలో ఉన్నప్పటికీ బీఆర్ఎస్ - కాంగ్రెస్ పార్టీల మధ్యే తీవ్ర పోరు నెలకొంది. వీరితో పాటుగా మన తెలంగాణ రాష్ట్ర సమైక్య పార్టీ, భారత చైతన్య యువజన పార్టీ, ధర్మ సమాజ్ పార్టీ, జై స్వరాజ్ పార్టీ, విద్యార్థి రాజకీయ పార్టీ, ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్, తెలంగాణ రిపబ్లిక్ పార్టీ ఆఫ్ ఇండియా (ఏ) పార్టీలతోపాటు 8 మంది స్వతంత్ర అభ్యర్థులతో కలిసి 19 మంది ఎన్నికల బరిలో నిలిచారు.

ద్విముఖ పోటీతో.. నువ్వా... నేనా....

19 మంది ఎన్నికల బరిలో ఉన్నప్పటికీ కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజెపి పార్టీల మధ్య ప్రముఖంగా పోరు ఉంటుందని భావించిన భిన్నంగా బీజెపి కిమ్మనకుండా ఉంది. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల మధ్య ద్విముఖ పోరు హోరా హోరీగా సాగింది. టికెట్ల ప్రకటన అనంతరం నామినేషన్ల దాఖలు, ప్రచార సభలు, సమావేశాలు, పార్టీ పెద్దలతో బహిరంగ సభల నిర్వహణలో పోటాపోటీగా ప్రచారం సాగింది. ఓటర్లు పోలింగ్ వచ్చేంత వంకు ఓటర్ గుంభనంగా సర్వేలకు సైతం అంతుచిక్కని పరిస్థితి. డబ్బు, మద్యం, హామీలు ఏమిచ్చినా పోలింగ్ సర్వే మాత్రం పరిశీలిస్తే నువ్వా.. నేనా.. అన్నట్టుగా సాగిందని ప్రజలు భావిస్తున్నారు.

తగ్గిన పోలింగ్ శాతం

2018లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో 88.15% పోలింగ్ అవ్వగా, బుధవారం జరిగిన ఎన్నికల్లో 86.44 శాతం ఓట్లు పోలయ్యాయి. గతంతో పోల్చితే ఈసారి 1.71 శాతం పోలింగ్ తగ్గింది.

ఈవీఎంలో అభ్యర్థుల భవితవ్యం

దాదాపుగా అభ్యర్థుల భవిష్యత్తు ఈవీఎంలలో నిక్షిప్తమైంది. దాదాపు నెల రోజుల పాటుగా సాగిన ఎన్నికల ప్రచారంలో పోటాపోటీగా పని చేసిన పార్టీ శ్రేణులు, అభిమానులు ఎవరికి వారే తామే గెలుస్తామన్న ధీమా వ్యక్తం చేస్తున్నారు. అభ్యర్థులు నియోజకవర్గ ప్రజలు ఎన్నికల ఫలితాల కోసం ఉత్కంఠగా ఎదురుచూస్తున్నారు.

గతంలో చోటు దక్కినవాళ్ళు

2018 ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి డాక్టర్ రాజయ్యను గెలిపించిన నియోజకవర్గ ఓటర్లు ఎన్నికల్లో ఎవరిని ఆశీర్వదిస్తారని ప్రశ్నార్థకంగా మారింది. 1978 నుండి ఎస్సీ రిజర్వుడు స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గంలో రెండుసార్లు గోకా రామస్వామి (కాంగ్రెస్), బొజ్జపల్లి రాజయ్య (టీడీపి) ఒకసారి, బోనగిరి ఆరోగ్యం (కాంగ్రెస్) ఒకసారి, కడియం శ్రీహరి (టీడీపీ) మూడు సార్లు, డాక్టర్ రాజయ్య (కాంగ్రెస్) ఒకసారి, టిఆర్ఎస్ నుండి మూడుసార్లు ప్రాతినిధ్యం వహించారు. బుధవారం జరిగిన ఎన్నికలకు చాలా తేడా ఉన్నప్పటికీ నేడు ఎవరు ఏ పార్టీని గెలిపిస్తారనేది ప్రశ్నార్థకంగా మారింది.

దళిత ఓట్లు ఎవరికీ...

నియోజక వర్గంలో అత్యధిక సంఖ్యలో ఉన్న దళిత ఓటర్లు ఎవరికి పట్టం కట్టారన్నది ఆలోచించాల్సిన విషయం.సుమారు 58వేల ఓటర్లు ఉండగా, వారు ఎటు వైపు ఉన్నారనేది బట్టి విజయం సాధించడంలో సునాయాసం అవుతుందని విశ్లేషకులు భావిస్తున్నారు.వారంతా వన్ సైడ్ ఆలోచిస్తే మాత్రం ఆ అభ్యర్థి గెలుపు తథ్యమని ప్రజలు అంటున్నారు. ఏదీ ఏమైనా గెలుపు బాహుట ఎగరేసే అభ్యర్థి గత పాలనకు భిన్నంగా ప్రజలకు మేలు జరగాలన్నదే వారి ఆశ.



సీపీఎం పార్టీకి ఓటు వేసిన ప్రతీ ఒక్కరికి ధన్యవాదాలు

- సీపీఎం ఎమ్మెల్యే అభ్యర్థి మోకు కనకారెడ్డి

నవతెలంగాణ-జనగామ

సీపీఎం పార్టీ అభ్యర్థి సత్య కొడవలి నక్షత్రానికి ఓటు వేసిన వారందరికీ అభ్యర్థి మోకు కనకారెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. సీపీఎం పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం స్థానిక పార్టీ ఆఫీసులో శనివారం నిర్వహించారు. ఈ సమావేశానికి అధ్యక్షులుగా పట్టణ కార్యదర్శి జోగు ప్రకాష్, మండల కార్యదర్శి బోడ నరేందర్‌లు అధ్యక్షత వహించగా సీపీఎం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మోకు కనకారెడ్డి పాల్గొని మాట్లాడారు. సీపీఎం పార్టీ సుత్తి కొడవలి నక్షత్రం పైన ఓటు వేసి ఆదరించిన సీపీఎం పార్టీ కార్యకర్తలకు శ్రేయోభిలాషులకు ప్రజలందరికీ ధన్యవాదాలు తెలిపారు ప్రజల కోసం ఓడిన గెలిచిన ప్రజా పోరాటాల కోసం ఎర్రజెండా ముందు ఉంటదన్నారు. జనగామ జనగామ నియోజకవర్గ అభివృద్ధి కోసం అహర్నిశలు ఎర్రజెండా వైపున పోరాటాలు చేసి ప్రగతి ప్రయాణంలో నడిపించేందుకు కృషి చేస్తామని అన్నారు. ఇండ్లు లేని ప్రతి కుటుంబానికి ఇల్లు రేషన్ కార్డులు పెన్షన్స్ జనగామ నియోజకవర్గాన్ని పారిశ్రామిక వ్యవసాయకంగా విద్యా వైద్యం అన్ని రంగాల్లో అభివృద్ధికి జరగడం కోసం పోరాటం చేస్తామని అన్నారు. అది ప్రజలు ఇచ్చే తీర్పును గౌరవిస్తూ పోరాటాలను ముందుకు తీసుకుపోతామని అన్నారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పల్ల రాజేశ్వర్ రెడ్డి రౌడీ రాజకీయాలు మానుకోవాలి ప్రజలు ఇచ్చిన గౌరవాన్ని కాపాడుకోవాలని లేని పక్షంలో జనగామ నియోజకవర్గ ప్రజలు రాజకీయ భవిష్యత్తు లేకుండా చేస్తారని కనక రెడ్డి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి సభ్యులు సాంబరాజు యాదగిరి, ఇర్రి అహల్య, సీనియర్ నాయకులు బొట్ల శ్రీనివాస్, జిల్లా కమిటీ సభ్యులు బూడిద గోపి సుంచ విజేందర్, పోతుకునూరి ఉపేందర్, నాయకులు రమావత్ మీత్యా నాయక్, కృష్ణమూర్తి, పట్టణ కమిటీ సభ్యులు కళ్యాణ లింగం, బాల్నె వెంకట మల్లయ్య, పందిళ్ళ కళ్యాణి, మోకు భవాని, శాఖ కార్యదర్శులు బీర రజిత, బూడిద అంజమ్మ, కొండ వరలక్ష్మి, గాడి సుభాషిని, ఎండి గౌసియా, ఎండి నాజియా, భాగ్యలక్ష్మి, జయ, పొన్నాల ఉమా, సురేష్, గుండె మల్లేష్, రాగల అంజయ్య, సైదులు, యాకయ్య, ఎల్లయ్య, గాడి శివ, మానస పాల్గొన్నారు.

తీర్పు ఎవరికో..?

- బీఆర్ఎస్, కాంగ్రెస్ అభ్యర్థుల్లో ఉత్కంఠ
- నువ్వా..? నేనా..? నేడే ఓట్ల లెక్కింపు

నవతెలంగాణ-పాలకుర్తి

నవంబర్ 30న జరిగిన ఎన్నికల్లో నేడు నిర్వహించే ఓట్ల లెక్కింపులో పాలకుర్తి నియోజక వర్గంలో ప్రజా తీర్పు ఎవరికి అనుకూలంగా ఉంటుందోనని, విజయం ఎవరు సాధిస్తారోనని ప్రజలు ఉత్కంఠంగా ఎదురుచూస్తున్నారు. నేడు ఎలువడే ఎన్నికల ఫలితాల పై బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల్లో ఉత్కంఠ నెలకొన్నది. 2018లో జరిగిన సాధారణ ఎన్నికల్లో పాలకుర్తి నియోజక వర్గంలో బీఆర్ఎస్ తరఫున మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి జంగా రాఘవరెడ్డి పై 53 వేల కోట్ల ఆధిక్యతతో విజయం సాధించారు. 2023 సాధారణ ఎన్నికల్లో పాలకుర్తి రాజకీయాల్లో రసవత్తరమైన పోరు నెలకొన్నది. హోరా... హోరీ ప్రచారాలతో రాజకీయం వేడెక్కింది. పాలకుర్తి కొడకండ్ల దేవరుప్పుల మండలాలు తమకే అనుకూలంగా ఉన్నాయని బీఆర్ఎస్ శ్రేణులు ఆశాభావం నెలకొంది. స్వల్ప మెజారిటీతో విజయం సాధిస్తానని మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ధీమా వ్యక్తం చేస్తుండటంతో కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన 6 గ్యారంటీల తో పాటు ప్రజలు మార్పు కోరారని ప్రజల తీర్పు తమకే ఉంటుందని కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మామిడాల యశస్విని రెడ్డి ధీమా వ్యక్తం చేస్తున్నారు. నేడు వెలువడే ఓట్ల లెక్కింపులో ప్రజా తీర్పులో అభ్యర్థుల భవితవ్యం వెలువడనున్నది. ప్రజా మద్దతుతో పాలకుర్తి నియోజకవర్గంలో నువ్వా నేనా అనే పట్టుదలతో బీఆర్ఎస్, కాం గ్రెస్ పార్టీ అభ్యర్థులు ఎవరి ధీమాలో వారు ఉ న్నారు. నేడు జరిగే ఎన్నికల ఫలితాల్లో ప్రజా తీ ర్పు ఎవరికి అనుకూలంగా వస్తుందోనని బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీ నాయకుల్లో ఉత్కంఠ మొదలైంది.

c m y k

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
6
మహబూబాబాద్
ఆదివారం | డిసెంబర్ 03, 2023 | www.navatelangana.com

మానవత్వాన్ని చాటిన చింత పరశురాములు

నవతెలంగాణ-దేవరుప్పుల

మండల కేంద్రంలో శనివారం సంతకు తిరుమలగిరి గ్రామానికి చెందిన ఓ మహిళ పండ్లు అమ్మడానికి వచ్చి చౌరస్తా ప్రాంగణంలో తన పైసల సంచి పోగొట్టుకొంది. బాధతో ఏడ్చుకుంటూ అటు ఇటు తిరుగుతూ భాదపడుతూ అందరిని అడుగుతుండగా అంతకు ముందే అటుగా వెళుతున్న మండల కేంద్రానికి చెందిన తెలంగాణ ఉద్యమకారుడు,వార్డు సభ్యుడు చింత పరుశరాములుకు ఓ ఎరుపు రంగు పైసల సంచి దొరికింది.ఆ సమయంలో అక్కడ ఎవరూ కనిపించకపోవడంతో కొంత సమయం తర్వాత మళ్లీ అదే ప్రదేశానికి వచ్చి గమనించగా అక్కడ ఆ మహిళ ఏడ్చుకుంటూ కనిపించించగా అతడు ఏమైందని అడుగగా నా పైసల సంచి పడిపోయింది. అందులో రూపాయలు ఐదు వేలు ఉండే అని ఏడ్చుకుంటూ చెప్పిగా ఇదేనా నీ పర్సు అని ఆమెకు అందజేసి ఏడువకూ అని ఓదార్చగా ఆనందం వ్యక్తం చేసింది.మండల కేంద్రానికి చెందిన పలువురు పైసల సంచి అందజేసి మానవత్వాన్ని చాటుకున్న చింత పరశురాములును అభినందించారు.





వ్యాధులు వ్యాప్తి చెందకుండా చూడాలి

- జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి డాక్టర్ అంబరీష్

నవతెలంగాణ-మరిపెడ

గ్రామాలలో వ్యాధులు వ్యాప్తి చెందకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అంబరీష్ అన్నారు. శనివారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మరిపెడ మండలంలోని పురుషోత్తమాయగూడెం ఎల్లంపేట, తానంచర్ల, ఉగ్గంపల్లి, గ్రామాలతో పాటు దంతాలపల్లి పీహెచ్ పరిధిలోని వంతడుపుల,ఆరోగ్య కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేసి పరిశీలించడం జరిగింది. దీనిలో భాగంగా డీఎంహెచ్ఓ డాక్టర్ అంబరీష్ మాట్లాడుతూ , గర్భిణీ స్త్రీలందరినీ 12 వారీలోపు నమోదు చేయాలన్నారు, సాధారణ ప్రసవాలని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నిర్వహించాలన్నారు, మొదటి,రెండు చెక్కపులు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో వైద్యాధికారితో చెకప్ చేయించాలని మూడు, నాలుగు ఏరియా హాస్పిటల్‌లో గర్భిణీ స్త్రీలను పరీక్షలు చేయించాలని, అవసరమైతే ఏరియా హాస్పిటల్‌లో స్కానింగ్ సెంటర్లను ఉపయోగించుకోవాలని వైద్య సిబ్బందికి, ఆశా కార్యకర్తలకు ఆదేశించారు. అదేవిధంగా పరిసరాలని పరిశుభ్రంగా ఉంచుకోవాలని, కీటక జనత వ్యాధులు వ్యాపించకుండా ముఖ్యంగా మలేరియా, చికెన్ గునియా, ఫైలేరియా, సంభవించకుండా ప్రతి మంగళవారం ఫ్రైడే డ్రై డేగా నిర్వహించాలని, అదేవిధంగా అసంక్రమిత వ్యాధులైన బిపి షుగర్ క్యాన్సర్ వ్యాధులను 30 సంవత్సరాలలో పైబడిన వారందరినీ స్క్రీనింగ్ చేసి మందులను పంపిణీ చేయాలని, రెండు వారాల మించి దగ్గు ఉన్నచో తెమ్మడి పరీక్ష చేయించుకోవాలని, వ్యాధి నిరోధక టీకాలు 100% అయ్యే విధంగా ప్రోత్సహించాలని, పీహెచ్సీ, సబ్ సెంటర్ పరిధిలోని రికార్డులను కూడా పరిశీలించడం జరిగింది.ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు డాక్టర్ ప్రవీణ్, డాక్టర్ చైతన్య, డాక్టర్ మానస, సబ్ యూనిట్ ఆఫీసర్ వడ్డే బోయిన శ్రీనివాస్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



సీతక్క గెలపుకు పూజలు

నవతెలంగాణ-గంగారం

మహబూబాబాద్ జిల్లా గంగారం మండలం జంగలపల్లీ గ్రామంలో దనసరీ వారి ఇలవెల్పు అయిన సడలమ్మ దేవస్థానము సన్నిధిలో గ్రామ ప్రజలు ములుగు నియోజకవర్గ శాసన సభ్యురాలు కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ దనసరి అనసూయ సీతక్క నేడు గెలవాలని పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నేతలు నాయకులు దనసరి సారయ్య, కీసాన్ సెల్ అద్యాక్షులు అల్లెం అశోక్, బొడ బోజా, దనసరి సమ్మయ్య, ఈక లక్ష్మాయ్యా, దనసరి రవితేజ, దనసరి సుధాకర్, జొగ సారయ్య, దనసరి వెంకటమ్మ కుర్సం కమల, దనసరి సరస్వతి పాల్గొన్నారు.

జీడికల్ స్వామి రథోత్సవం వేడుకలు

నవతెలంగాణ-లింగాలఘనపురం

మండలం లోని జీడికల్ గ్రామంలో స్వయంభువుగా వేలిసిన శ్రీ వీరాచల జీడికంటి శ్రీ రామచంద్ర స్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా శనివారం రాత్రి రథోత్సవం కార్యక్రమం శ్రీ సీతారాముల ఉత్సవ విగ్రహాలను రథంపై ఉంచి గ్రామంలోని ప్రధాన వీధుల్లో ఊరేగింపుగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కార్యనిర్వహణాధికారి కె.శేషుభారతి, జూనియర్ అసిస్టెంట్ కెకె.రాములు, యాగ్నీకులు గట్టు శ్రీనివాసాచార్యులు, విజయ సారథి, అర్చకులు భార్గవా చార్యులు, మురళీకృష్ణమాచార్యులు, రాఘవాచార్యులు, ఆచార్య వర్చిష్, బుచ్చయ్య శర్మ, రికార్డు అసిస్టెంట్ భరత్, కె.మల్లేష్, బి.శంకర్, యం.రమేష్. అర్చకులు, సిబ్బంది గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

విజయోత్సవ ర్యాలీ, డీజేలకు అనుమతి లేదు

నవతెలంగాణ-బయ్యారం

బయ్యరం, గార్ల మండలాల పరిధిలో గల ప్రజలు, వివిధ పార్టీల కార్యకర్తలు ఇల్లందు అసెంబ్లీకి జరిగిన ఎన్నికలలో భాగంగా ఆదివారం ఉదయం నుండి ఎన్నికల లెక్కింపు కార్యక్రమం జరుగుతున్నది కావున ఎటువంటి విజయోత్సవ ర్యాలీ, డీజేలు పెట్టి, బైక్ ర్యాలీలు చేయడం, బాణాసంచాలు కాల్చడం, ప్రజలు ఒకే చోట గుమ్ముగూడటం చట్టరీత్యా నేరమని సిఐ బాబు రావు తెలిపారు. ఈ నెల 5వ తేదీ వరకు ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నదని, 144 సెక్షన్ అమల్లో ఉందని ప్రజలకు తెలియజేశారు. ప్రజలు పోలీస్ శాఖ వారికి సహకరించాలని కోరారు. మద్యం అమ్మకాల పై కూడా నిషేధం విధించడం జరిగిందని, ఆదివారం ఉదయం 6 గంటల నుంచి సోమవారం ఉదయం 6 గంటల వరకు ఈ ఆంక్షలు అమల్లో ఉంటాయని, నిబంధనలు ఉల్లంఘిస్తే చట్ట పరమైన కఠిన చర్యలు తీసుకొనబడునని తెలిపారు.

విజయోత్సవ ర్యాలీకి అనుమతి లేదు

గార్ల : నేడు వెలువడు నున్న అసెంబ్లీ ఎన్నకల ఫలితాల సందర్భంగా జిల్లా పోలీసు అధికారుల ఆదేశాల మేరకు విజయోత్సవ ర్యాలీలు, డిజెలకు అనుమతి లేదని ఎస్సై బానోత్ వెంకన్న శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇటివల ఇల్లందు అసెంబ్లీ కి జరిగిన ఎన్నికల లెక్కింపు ఉదయం నుండి ప్రారంభం అవుతున్న నేపథ్యంలో మండల వ్యాప్తంగా ఎటువంటి విజయోత్సవ ర్యాలీలు, డీజెలు పెట్టడం,బైక్‌ర్యాలీలు చేయడం, బాణా సంచాలు కాల్చడం, ప్రజలు ఒకే చోట గుమ్ముగూడటం చట్టరీత్యా నేరమని ఈ నెల 5వ తేదీ వరకు ఎన్నికలకోడ్ అమలులో ఉన్న నేపథ్యంలో 144 సెక్షన్ అమలులో ఉంటుందని రాజకీయ పార్టీలు, ప్రజలు పోలీస్‌లకు సహకరించవలసిందిగా కోరారు. లెక్కింపు సందర్భంగా మద్యం అమ్మకాలపై నిషేధం విధించడం జరిగిందని, నేడు ఉదయం 6 గంటల నుంచి సోమవారం ఉదయం 6 గంటల వరకు ఈ ఆంక్షలు అమలులో ఉంటాయని నిబంధనలు ఉల్లంఘిస్తే చట్ట పరమైన చర్యలు తీసుకుంటామని ఎస్సై వెంకన్న హెచ్చరించారు.



లింగాలఘనపురం : వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఆదేశాల మేరకు వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో ఎలాంటి విజయోత్సవ ర్యాలీలు, వేడుకలను అనుమతులు లేవని వరంగల్ పోలీస్ కమిషనర్ శనివారం ఎస్ఐ ప్రవీణ్ ఒక ప్రకటన చేశారు. తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీకి జరిగిన ఎన్నికలకు సంబందించి ఫలితాలు వెలుబడుతున్న వేళఎన్నికల నియమ నిబంధనలను అనుసరించి వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో 144 సెక్షన్ ఆమలులో ఉన్నందున ఎలాంటి విజయోత్సవ ర్యాలీలు, వేడుకలను నిర్వహించుకోరాదని, బాణాసంచా కాల్చడం, డిజే విని యోగం, ద్విచక్రవాహనర్యాలీలు,ఇతర ర్యాలీలతో పాటు, సంస్కృతిక కార్యక్రమాల నిర్వహణ, గుంపులు తిరగడం నిషేదించడం జరిగింది. ముఖ్యంగా ఎన్నికల్లో విజయం సాధించిన పార్టీ అభ్యర్థులు, కార్యకర్తలతో పాటు ఓటమి పాలైన పార్టీ నాయకులు, కార్యకర్తలు సైతం సమన్వయంతో వ్యవహరిస్తూ పోలీసు లకు పూర్తి సహకారాన్ని అందించాలిసిందిగా వరంగల్ పోలీస్ కమిషనర్ సూచించారు. ఎవరైనా పోలీసుల నిబంధనలు అతిక్రమిస్తే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోబడుతాయని పోలీస్ కమిషనర్ హెచ్చరించారు.

సంక్షేమ పథకాల్లో ఉద్యమకారులకు ప్రాధాన్యాత ఇవ్వాలి



నవతెలంగాణ-బయ్యారం

తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు అయిన తర్వాత సంక్షేమ పథకాలలో ఉద్యమకారులకు ప్రాధాన్యత ఇవ్వాలని మండల మలిదశ ఉద్యమకారుల ఫోరమ్ మండల అధ్యక్షులు రెంటాల బుచ్చిరెడ్డి అన్నారు. శనివారం మండల మలిదశ తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ నవంబర్ 30న జరిగిన సార్వత్రిక ఎన్నికలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరమ్ మద్దతు ప్రకటించడం జరిగిందని, ఇల్లందు నియోజకవర్గంలో గెలిచేది కాంగ్రెస్ పార్టీ కోరం కనకయ్య అని, రాష్టంలో అధికారంలోకి వచ్చేది కాంగ్రెస్ పార్టీ అని డిసెంబర్ 9 వ తేది తెలంగాణ ఇచ్చిన తల్లి సోనియాగాంధీ పుట్టిన రోజున కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేయబోతున్నారని అన్నారు. నీళ్ల, నిధులు, నియామకాల, పేరిట ప్రత్యేక తెలంగాణ రాష్టం కోసం విద్యార్థులు,1200 మంది ప్రాణత్యాగలు చేసి రాష్టం సిద్ధిస్తే వచ్చిన రాష్టంలో రెండు దాఫాలుగా అధికారంలో వున్న ఉద్యమ నాయకుడు అని చెప్పుకున్న కెసిఆర్ ఉద్యమ నాయకుల కుటుంబాలను విస్మరించి రోడ్డున పడే విధంగా చేశారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తేనే ఉద్యమకారులకు న్యాయం జరుగుతుందని అన్నారు. ఉద్యమకారులకు ప్రత్యేకనిధిని ఏర్పాటుచేయాలని, ఉద్యమ కారులకు నెల నెలకి 10.000 రూపాయలు పెన్షన్ ఇవ్వాలని, డబల్ బెడ్ రూమ్‌తో పాటు ఇంటి స్థలం ఇవ్వాలని, అమరవీరుల కుటుంబాలని ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయిని శ్రీనివాస్ రెడ్డి, వన్నం రామారావ్, కాసం ఉప్పల్ రెడ్డి, కుక్కల ఎల్లయ్య, భీమనపల్లి యాదగిరి, మధుకర్ రాజు తదితరులు పాల్గొన్నారు.

కాలుష్యంతో భవిష్యత్ తరాలకు ప్రమాదం

- ప్రభుత్వ జూనియర్ కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపాల్ బంటు కవిరాజు

నవతెలంగాణ-నెల్లికుదురు

పర్యావరణ కాలుష్యంతో భవిష్యత్ తరాలకు ఎంతో ప్రమాదం ఉందని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపాల్ బంటు కవిరాజు అన్నారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ మర్సకట్ల అనిల్ ఆధ్వర్యంలో పర్యావరణ కాలుష్యంపై అవగాహన కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపాల్ బంటు కవిరాజు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ మర్సకట్ల అనిల్ కుమార్‌లు మాట్లాడుతూ పర్యావరణ కాలుష్యం రోజురోజుకు పెరిగిపోతుందని దీనివల్ల భవిష్యత్ తరాలు పెను ప్రమాదంలో చిక్కుకునే పరిస్థితులు ఉన్నాయన్నారు. సకల సృష్టికి జీవనాధరమైన గాలి, నీరు, ధరిత్రిని కలుషితం చేస్తూ పోతే భవిష్యత్ అంధకారం అవుతుందని తెలిపారు. కాలుష్యంతో జరిగే నష్టాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని అన్నారు అభివృద్ధి పేరుతో పర్యావరణానికి ముప్పు వాటిలే పనులు చేయొద్దని, పర్యావరణాన్ని కాపాడుకుంటేనే భావితరాలకు స్వచ్ఛమైన గాలి, నీరు, వృక్ష సంపద ఇవ్వగలమని తెలిపారు. ఢిల్లీ లాంటి ప్రధాన నగరాలు వాయు కాలుష్యంతో కొట్టుమిట్టాడుతున్నాయని, కాలుష్య నియంత్రణకు దీర్ఘకాలిక వ్యూహాల అమలుపై కేంద్ర రాష్ట్ర ప్రత్వాలు దృష్టి పెట్టాల్సిన అవసరం ఉందని చెప్పారు. ప్రతి ఒక్కరూ పర్యావరణ పరిరక్షణ కోసం విధిగా మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని సూచించారు. ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పర్యావరణ నియంత్రణ , పరిరక్షణపై అవగాహన పెంచుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు కే.రామ్మూర్తి, పి.వెంకటేశ్వర్లు, బి.నాగేశ్వరరావు, కె.సతీష్, డి.యాకన్న, కె.స్పందన అధ్యాపకేతర బృందం గౌరీ, లక్ష్మణ్, సైదా, ప్రదీప్, మంగమ్మ తదితరులు పాల్గొన్నారు.



108లో ప్రసవం

నవతెలంగాణ-దేవరుప్పుల

మండలంలోని దోనబండతండకు చెందిన లకావత్ వెన్నెల శని వారం రోజున పురిటి నొప్పులు రావడంతో 108లో జనగామ ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో నిండు మగబిడ్డకు జన్మనిచ్చిందని సిబ్బంది మల్లేష్ తెలిపారు. ఈ సందర్భంగా వెన్నెల కుటుంబం 108 మల్లేష్‌తో పాటు ఆజీజ్ పాషాకు కృతజ్ఞతలు తెలిపారు. తల్లిబిడ్డల సంక్షేమ నిమిత్తం మాత శిశు సంక్షేమ ఆసుపత్రికి తరలించారు.

ఎమ్మెల్యే అభ్యర్థి దుద్దిళ్ల భారీ మెజార్టీతో గెలవాలని ఆలయాల్లో ప్రత్యేకంగా పూజలు

నవతెలంగాణ-మల్హార్ రావు



మంథని ఎమ్మెల్యేగా జాతీయ కాంగ్రెస్ కార్యదర్శి, తెలంగాణ మేనిఫెస్టో చైర్మన్, మంథని కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు భారీ మెజార్టీతో మంథని నియోజకవర్గ చరిత్రలో 5వ సారి ఎమ్మెల్యేగా గెలువాలని మాజీ జెడ్పిటిసి, మండల మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు కొండ రాజమ్మ, ప్రధాన కార్యదర్శి, కొండంపేట ఎంపిటిసి సభ్యురాలు ఏనుగు నాగరాణి ఆధ్వర్యంలో ధన్వాడలోని దత్తశ్రేయ, కొయ్యూర్ లోని నాగులమ్మ ఆలయాల్లో శనివారం ప్రత్యేకంగా పూజలు, అర్చనలు, అభిషేకాలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడారు. శ్రీధర్ బాబు 50 వేల మెజార్టీతో ఎమ్మెల్యేగా గెలుపొందుతారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈకార్యక్రమంలో కొయ్యూర్ గ్రామశాఖ మహిళ అధ్యక్షురాలు గుంటి సమ్మక్క, ఉపాధ్యక్షురాలు వేల్పుల రజిత, వల్లెంకుంట గ్రామశాఖ మహిళ అధ్యక్షురాలు ఎడ్ల పోసక్క, ఉపాధ్యక్షురాలు వేల్పుల కమల, మహిళ నాయకురాళ్లు కొండ రాజమ్మ, ఎడ్ల లక్ష్మీ, వేల్పుల తులుషా, గడ్డం సునీత నాయకులు నార రామచంద్రం, కోడిపెల్లి సమ్మయ్య, వేల్పుల వెంకటస్వామి, గడిపెల్లి సదు, కొండ రమేష్, గడ్డం హరీష్‌లు పాల్గొన్నారు.



కొత్త వైన్స్ లు షురూ.. మండలంలో రెండు వైన్స్ లు

రెండేళ్లు నిర్వహణ..

నవతెలంగాణ-మల్హార్‌రావు

జిల్లా వ్యాప్తంగా కొత్త వైన్స్ లు ఈనెల 1న ప్రారంభమయ్యాయి. మద్యం టెండర్లకు వ్యాపారులు పోటెత్తగా ఆగస్టులో లక్కీడ్రా ద్వారా కలెక్టర్ చేతులమీదుగా షాపులు కేటాయించారు. రెండు దుకాణాలకు 45 దరఖాస్తులు రాగా ఎక్సైజ్ శాఖకు రూ.90 లక్షల ఆదాయం వచ్చింది.చివరిరోజు పెద్దఎత్తున దరఖాస్తులు రావడంతో ఆదాయం పెరిగింది.గతంలో ఎప్పుడు లేని విధంగా ప్రభుత్వం నాలుగు నెలల ముందే టెండర్ల ప్రక్రియ స్వీకరించడంతో గత నెల 30వరకు పాత దుకాణ నిర్వాహకులే అమ్మకాలు జరిపారు. కొత్తగా టెండర్లు దక్కించుకున్నారు శుక్రవారం వ్యాపారులు ప్రారంభించారు.2023 డిసెంబర్ 1 నుంచి 2025 నవంబర్ 30 వరకు కొత్త దుకాణాలు కొనసాగనున్నాయి.కొత్తగా వైన్స్ లు దక్కించుకున్నవారు మనుషుల భారమని ఆలోచించి అనుభవం ఉన్న పాత వ్యాపారులకు అమ్మేషే ఆలోచనలో ఉన్నట్లుగా తెలుస్తోంది.ఎన్నికల్లో పాత వ్యాపారులు పెద్దఎత్తున అమ్మకాలు జరిపారు. కొత్తగా వచ్చిన వారు 1న ప్రారంభించగా మునుముందు స్థానిక సంస్థలు, ఎంపీల ఎన్నికలు ఉండడంతో లాభాల వర్షం కురిపిస్తోందని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

పీఎల్‌జీఏ వారోత్సవాలు ప్రారంభం.. నిరంతర నిఘాలో పోలీస్

నవతెలంగాణ-మహదేవ్‌పూర్



మహాదేవపూర్ మండలంలోని అటవీ ప్రాంతంలో పోలీసుల నిఘా కొనసాగుతోంది. గత నెల ఎన్నికల నేపథ్యంలో పోలీసులు అటవీ ప్రాంతంపై నిఘా పెంచి గత కొన్ని రోజు లుగా నిరంతరంగా భద్రత కార్యకలాపాల్లో నిమగ్నమయ్యారు. ఎన్నికలు ముగిసి సేద తీరేలోగా మావోయిస్టు పార్టీ పీపుల్స్ లిబరేషన్ గెరిల్లా ఆర్మీ వారు ఉత్సవాలు మొదలయ్యాయి. దీంతో పోలీసు యంత్రాంగం అప్రమత్తమై అటవీ ప్రాంతాలపై ఎలాంటి కార్యకలాపాలు సాగించకుండా గాలింపు చర్యలు చేపడుతున్నారు. ఈనెల 2 నుండి 8 వరకు వారోత్సవాలు జరుగుతున్న నేపథ్యంలో పోలీసు బలగాలు మావోయిస్టు పార్టీకి పట్టణ చత్తీస్‌ఘడ్, మహారాష్ట్ర ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల సరిహద్దు ప్రాంతాలలో నిఘా పెంచి అప్రమత్తంగా గాలింపు చర్యలు చేపడుతూ మావోయిస్టులు ఎలాంటి చర్యలకు పాల్పడకుండా అప్రమత్తంగా వ్యవహరిస్తున్నారు. 2000 సంవత్సరంలో డిసెంబర్ 2వతేదీన కొయ్యూరు అటవీ ప్రాంతంలో కేంద్ర కమిటీ సభ్యులతో పాటు నలుగురు మావోయిస్టులు మృతిచెందగా వారి ఎన్కౌంటర్‌కు నిరసనగా ప్రతి సంవత్సరం డిసెంబర్ 2వ తేదీ నుండి 8వ తేదీ వరకు వారోత్సవాలు నిర్వహిస్తున్నారు. మావోయిస్టులువారోత్సవాల సందర్భంగా ఎలాంటి వారోత్సవాల సందర్భంగా కాటారం డిఎస్పి రామ్మోహర్‌రెడ్డి ఆధ్వర్యంలో మహాదేవపూర్ సిఐ కిరణ్ కుమాం,ఎస్సై రాజ్ కుమార్ ఆధ్వర్యంలోఎస్ఐ రాజ్ కుమార్ ఆధ్వర్యంలోభారీ ఎత్తున వాహన తనిఖీలు చేపడుతున్నారు.

సీఆర్‌పీఎఫ్ జవాన్లకు గాయాలు.. పరిస్థితి విషమం..

నవతెలంగాణ-మహదేవ్‌పూర్

ఛత్తీస్‌గఢ్‌లోని దంతేవాడలో శనివారం ఉదయం జరిగిన నక్సలైట్ల దాడిలో ఇద్దరు సిఆర్‌పిఎఫ్ జవాన్లకు, ఒక మీడియా వ్యక్తికి గాయాలయ్యాయి. గత ఏడాది వివిధ కారణాలతో ప్రాణాలు కోల్పోయిన 54 మంది నక్సలైట్ల జ్ఞాపకార్థం నేటి నుంచి డిసెంబర్ 8 వరకు పీఎల్‌జీఏ వారోత్సవాలు జరుపుకోనున్నట్లు నక్సలైట్లు కరపత్రాలను విడుదల చేశారు.. కొన్ని చోట్ల పోస్టర్లను అంటించారు. ఈ నేపథ్యంలో అప్రమత్తమైన జవాన్లు శనివారం ఉదయం పీఎల్‌జీఏ వారోత్సవాలకు సంబంధిచిన పోస్టర్లను ఆ ప్రాంతం నుండి తొలగిస్తున్నారు. దీంతో ఛత్తీస్‌గఢ్ లోని దంతేవాడలో నక్సలైట్లు.. శనివారం ఉదయం సీఆర్పీఎఫ్ జవాన్లు టార్గెట్ గా ఐఈడీ పేలుడుకు పాల్పడ్డారు. ఈ పేలుడులో సీఆర్పీఎఫ్ 195 బెటాలియన్‌కు చెందిన ఇద్దరు జవాన్లకు, అలానే ఒక మీడియా వ్యక్తికి గాయాలయ్యాయి. కాగా గాయపడిన సీఆర్పీఎఫ్ జవాన్లను చికిత్స నిమిత్తం సమీప ఆరోగ్య కేంద్రానికి తరలించారు. జవాన్ల పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం.

బీఆర్ఎస్ ఓటమి ఖాయం: కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి జీఎస్ఆర్



కాంగ్రెస్ గెలుపు కు కష్టపడ్డ ప్రతి ఒక్కరికీ పేరు పేరున ధన్యవాదాలు..

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

భూపాలపల్లి నియోజకవర్గంలో టీఆర్ఎస్ ఓటమి ఖాయం అయిందని, గడిచిన కొన్ని నెలలుగా ఎన్నో వ్యయ ప్రయాసాలకోర్చి, పగలనక, రాత్రనక కష్టపడి రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ గెలుపు కొరకు నిరంతరం శ్రమించి, సహకరించిన ప్రతి ఒక్కరికీ, పేరుపేరున ధన్యవాదాలు తెలుపుతున్నట్లు భూపాలపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గండ్ర సత్యనారాయణరావు అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు ఇస్లావత్ దేవన్, టిపిసిసి సభ్యుడు చల్లూరి మధు, వైఎస్ఆర్టీపి జిల్లా అధ్యక్షుడు అప్పం కిషన్, ఇతర ముఖ్య నాయకులతో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో గండ్ర సత్యనారాయణ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ఎన్నికలకు సంబంధించిన ఎగ్జిట్ పోల్స్ లో ఎక్కువ సంస్థలు కాంగ్రెస్ కే పట్టం కట్టాయని గుర్తుచేశారు. కాంగ్రెస్ పార్టీ ఈఎన్నికల్లో ఘన విజయం సాధించి, ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయబోతోందన్నారు. గడిచిన పదేళ్లుగా అడుగడుగునా అణచివేతలు, దాడులు, కేసులకు వెరవకుండా కాంగ్రెస్ చేసిన పోరాటంలో మీరంతా ప్రజల పక్షాన నిటారుగా, నికార్సుగా నిలబడ్డారని ఈసందర్భంగా కొనియాడారు. మీరు పడ్డ కష్టం, శ్రమ వృథా కాలేదన్నారు. భూపాలపల్లిలో కూడా కాంగ్రెస్ పార్టీయే భారీ మెజారిటీతో గెలువబోతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఇక్కడ కొంతమంది ప్రభుత్వ అధికారులు బీఆర్ఎస్ పార్టీకి ఏజెంట్ గా పనిచేస్తున్నారని, వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ వదిలేది లేదన్నారు. అధికారులు ప్రజలకు జవాబు దారీగా ఉండాలే.. కానీ ఏకపక్షంగా వ్యవహరించి ప్రజలను భయభ్రాంతులకు గురిచేయడం సరైన పద్ధతి కాదన్నారు. ఈసమావేశంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ పిప్పాల రాజేందర్, పట్టణ కౌన్సిలర్లు కురిమిళ్ళ రజిత-శ్రీనివాస్, ముఖ్య నాయకుడు క్యాతం సాంబమూర్తి తదితరులు ఉన్నారు.

ఎన్నికల కౌంటింగ్‌కు ఏర్పాట్లు పూర్తి: ఎన్నికల అధికారి, కలెక్టర్ భవేష్ మిశ్రా

వివిధ పార్టీల రాజకీయ నాయకులకు అవగాహన, సిబ్బందికి శిక్షణ

నవతెలంగాణ-భూపాలపల్లి

2023 సాధారణ అసెంబ్లీ ఎన్నికలలో భాగంగా (108) భూపాలపల్లి నియోజకవర్గంలో ఎన్నికల కౌంటింగ్ కు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా తెలిపారు. శనివారం భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ స్టేడియంలో ఏర్పాటుచేసిన కౌంటింగ్ కేంద్రాలను జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా పరిశీలించారు.. అనంతరం నేడు జరగబోయే కౌంటింగ్ గురించి వివిధ రాజకీయ పార్టీల నాయ కులకు అవగాహన, సిబ్బందికి శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా మాట్లాడుతూ నవంబర్ 30వ తేదీన రాష్ట్రవ్యాప్తంగా జరిగిన సాధారణ అసెంబ్లీ ఎన్నికల్లో భూపాలపల్లి నియోజక వర్గం వ్యాప్తంగా 317 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయగా 2,24,432 ఓట్లు పోలైనాయని 82.02 శాతం పోలింగ్ నమోదైందనీ తెలిపారు. నేడు జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ స్టేడియంలో ఎన్నికల కౌంటింగ్ జరగనుందని ఎలక్షన్ కమిషన్ వారి ఆదేశాల మేరకు కౌంటింగ్ కు సంబందించి అన్ని ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందని



అన్నారు. రేపు ఉదయం 8 గంటల నుండి కౌంటింగ్ మొదలవుతుందని మొదటగా పోస్టల్ బ్యాలెట్ ఓట్లను లెక్కిస్తారని దాదాపు 1345 పోస్టల్ బ్యాలెట్ ఓట్లు రాగా 3 టేబుల్స్ ఏర్పాటు చేసి వాటిని లెక్కించడం జరుగుతుందని. అనంతరం ఉదయం 8:30 నుండి ఈవీఎంల ద్వారా నమోదైన ఓట్లను లెక్కించడం జరుగుతుందని తెలిపారు. ఎన్నికల కౌంటింగ్ హాల్ లో 14 టేబుల్స్ ఏర్పాటు చేసి 23 రౌండ్ల లో ఓట్ల లెక్కింపు జరుపుతారని ప్రతి టేబుల్ దగ్గర ముగ్గురు అధికారులను ఒక మైక్రో అబ్జర్వర్ ను నియమించడం జరిగిందని వీరితోపాటు కౌంటింగ్ హాల్లో ఏం జరుగుతుందో తెలుసుకోవడానికి ఎన్నికల కమిషన్ నియమించిన ఎన్నికల అబ్జర్వర్ పరిశీలిస్తారని తెలిపారు. అభ్యర్థులకు, కౌంటింగ్ ఏజెంట్లకు ప్రత్యేకమైన చాంబర్ ఏర్పాటు చేయడం జరిగిందని అభ్యర్థులు, కౌంటింగ్ ఏజెంట్లు అక్కడి నుండి కౌంటింగ్ విధానాన్ని పరిశీలించవచ్చని అన్నారు.ఉదయం 7 లోపు అందరూ చేరుకోవాలని ఆ తరువాత ఎవరిని లోనికి అనుమతంచలేమని తెలిపారు. కౌంటింగ్ లో రౌండ్ పూర్తవుగానే కౌంటింగ్ ఏజెంట్ల సంతకం, రిటర్నింగ్ ఆఫీసర్ సంతకం తీసుకొని మీడియాకు రిలీజ్ చేయడం జరుగుతుందని తెలిపారు. మీడియా కోసం ప్రత్యేకమైన మీడియా గ్యాలరీ ఏర్పాటు చేయడం జరిగిందని ఎప్పటికప్పుడు కౌంటింగ్ రౌండ్ లకు సంబంధించిన సమాచారం మీడియాకు తెలియ పరచడం జరుగుతుందన్నారు. కౌంటింగ్ హాల్లోకి సెల్ ఫోన్లు కానీ , ఎలక్ట్రానిక్ గాడ్జెట్లు కానీ ,ఇతర వస్తువులు గాని అనుమతించడం లేదని తెలిపారు. కౌంటింగ్ హాల్లో ఇలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా కేంద్ర బలగాలతో మూఢంచల భద్రత ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. సీసీటీవీ ల ద్వారా కౌంటింగ్ హాల్లో జరుగుతున్న వ్యవహారాన్ని నిరంతరం ఎలక్షన్ కమిషన్ అధికారులు పర్యవేక్షించడం జరుగుతుందన్నారు. ఈకార్యక్రమంలో అదనపు కలెక్టర్ ఆర్.వెంకటేశ్వర్లు, ఎన్నికల రిటర్నింగ్ అధికారి, ఆర్డీవో రమాదేవి, ఎన్నికల నోడల్ అధికారులు, కౌంటింగ్ సిబ్బంది, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

ఓట్ల లెక్కింపుకు సర్వం సిద్ధం: ఎన్నికల అధికారిని, కలెక్టర్ ఇలా త్రిపాఠి

కౌంటింగ్ ఏర్పాట్లపై వివరణ

నవతెలంగాణ-ములుగు

ఆదివారం (నేడు) జరిగే ఓట్ల లెక్కింపు కు సర్వం సిద్ధం చేసినట్లు వరంగల్ జిల్లా ఎన్నికల అధికారిని, జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి తెలిపారు.ఈ సందర్భం గా డిఈఓ మాట్లాడుతూ సిబ్బందికి మూడవ రాండమైజేషన్ ఆఫ్ పోలింగ్ ఆదివారం ఉ5 గంటలకు అబ్జర్వర్, రిటర్నింగ్ అధికారి సమక్షం లో నిర్వహించడం జరుగుతుందని, శనివారం రెండవ దఫా శిక్షణ అందజేయడం జరిగిందని, కౌంటింగ్ సూపర్వైజర్లు కౌంటింగ్ అసిస్టెంట్లు మైక్రో అబ్జర్వర్లకు కౌంటింగ్ ప్రక్రియపై శిక్షణ ఇచ్చామని అన్నారు. ములుగు నియోజకవర్గం సంబంధించి కలెక్టరేట్ ఆవరణంలోని ఈవీఎం గోడౌన్ వద్ద ఇప్పటికే పటిష్ట ఏర్పాట్లు చేయడం జరిగిందని, కౌంటింగ్ హాల్ యందు సీసీ కెమెరాలను అమర్చడం జరిగిందని, ఎన్నికల సంఘం సూచించిన నిబంధనల మేరకు 14 టేబుల్స్ పైన లెక్కింపు ప్రక్రియ కొనసాగుతుందని, అదనంగా పోస్టల్ బ్యాలెట్ ను లెక్కించడానికి ఒక కౌంటింగ్ టేబుల్ ఏర్పాటు ఉంటుందని, ప్రతి ఒక టేబుల్ కు ఒక కౌంటింగ్ ఏజెంట్ ఉంటారని, వారికి ఆర్ ఓ ద్వారా గుర్తింపు కార్డ్ లు అందజేయడం జరిగిందని, ప్రతి టేబుల్ కు ఒక సూక్ష్మ పరిశీలకుడు, ఒక కౌంటింగ్ సూపర్ వైజర్, కౌంటింగ్ అసిస్టెంట్ ఉంటారని అన్నారు. సెక్యూరిటీ పరిశీలన అనంతరం ఉదయం 7 గంటలకు లోపలికి అనుమతించ బడతారని, ఆబ్జార్వర్, ఆర్ ఓ లు తప్ప ఎవరికీ కౌంటింగ్ హల్ లోకి మొబైల్ ఫోన్ అనుమతి ఉండదని, బయట ప్రత్యేకం గా ఏర్పాటు చేసిన మొబైల్ ఫోన్ డిపాజిట్ కౌంటర్ వద్ద అందజేసి లోపలికి రావాల్సి ఉంటుందని, పెన్ పెన్సిల్ పేపర్ తప్ప ఏమి కుడా కౌంటింగ్ సెంటర్ లోకి అనుమతించ బడవని, భద్రత కు సంబంధించి పోలీస్ వారి సహకారం తో మూడు అంచెల భద్రత ఏర్పాటు చేయబడిందని తొలి అంచెలో భాగంగా కార్లు, వాహనాలు అక్కడే పార్క్ చేయాల్సి ఉంటుందని, రెండవ అంచేలో స్టేట్ ఆర్మ్‌డ్ ఫోర్స్ (రాష్ట్ర బలగాలు) ఏర్పాటు ఉంటుందని, ఇక సెల్ ఫోన్ ఉందా లేదా తనిఖీ జరుగుతుందని ఎలాంటి వస్తువులు వెంట తీసుకువెళ్లడం లేదు అని ధవీకరణ జరిగిన తర్వాతే అనుమతిస్తారని ,మూడో ఆంచెలో కేంద్ర బలగాలు (సెంట్రల్ రిజర్వ్ ఫోర్స్) వారు కూడా తనిఖీ చేసిన తర్వాత లోపలికి అనుమతించ బడుతారని అన్నారు. ఉదయం 5 గంటలకు ఆబ్జార్వర్, అభ్యర్థుల



సమక్షం లో స్ట్రాంగ్ రూం తెరవడం జరుగుతుందని, ఉదయం 8 గంటలకు పోస్టల్ బ్యాలెట్ లెక్కింపు మొదలవుతుందని, తదుపరి తొలి రౌండ్ లెక్కింపు ప్రారంభం అవుతుందని,అనంతరం రౌండ్ ల వారిగా లెక్కింపు జరుగుతూ ఫలితాలు ఆర్ఓ ధృవీకరణ (సంతకం) ద్వారా మీడియా కు అందజేయబడతాయని, జిల్లా పరిధిలోని ములుగు నియోజక వర్గానికి 22 రౌండ్ ల లెక్కింపు జరుగుతుందని ఈసందర్భంగా కలెక్టర్ తెలిపారు. ఈసందర్భంగా జరుగుతున్న ఏర్పాట్లను కలెక్టర్ క్షేత్ర స్థాయి లో పరిశీలించి సమర్ధ నిర్వహణకు తగు సూచనలు చేశారు. కలెక్టర్ వెంట ఆర్ఓ అంకిత్, ములుగు తహసిల్దార్ విజయ భాస్కర్, ఎన్నికల అధికారులు, తదితరులు ఉన్నారు.

నేడు ఎలాంటి విజయోత్సవ ర్యాలీలు, వేడుకలకు అనుమతి లేదు: ఎస్పీ గౌస్‌ఆలం

నవతెలంగాణ-ములుగు



ములుగు జిల్లా కేంద్రాలతో పాటు వివిధ మండలాల్లో ఆదివారం ఎలాంటి విజయోత్సవ ర్యాలీలు, వేడుకలను అనుమతులు లేవని జిల్లా ఎస్పీ గౌడ్ ఆలం శనివారం తెలిపారు. నేడు (ఆదివారం) తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీకి జరిగిన ఎన్నికలకు సంబంధించి ఫలితాలు వెలుబడుతున్న వేళ ఎన్నికల నియమ నిబంధనలను అనుసరించి ములుగు జిల్లాలోని అన్ని మండలాల పరిధిలో 144 సెక్షన్ ఆమలులో ఉన్నందున ఎలాంటి విజయోత్సవ ర్యాలీలు, వేడుకలను నిర్వహించుకోరాదని. అలానే బాణా సంచా కాల్చడం, డిజే వినియోగం, ద్విచక్ర వాహన ర్యాలీలు, ఇతర ర్యాలీలతో పాటు, సంస్కృతిక కార్యక్రమాల నిర్వహణ, గుంపులు తిరగడం నిషేదించడం జరిగిందన్నారు. ముఖ్యంగా ఎన్నికల్లో విజయం సాధించిన పార్టీ అభ్యర్థులు, కార్యకర్తలతో పాటు ఓటమి పాలైన పార్టీ నాయకులు, కార్యకర్తలు సైతం సమన్వయంతో వ్యవహరిస్తూ పోలీసులకు పూర్తి సహకారాన్ని అందించాలని ఎస్పి సూచించారు. ఎవరైనా పోలీసులు నిబంధనలు అతిక్రమిస్తే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోబడుతాయని ఎస్పీ హెచ్చరించారు.



కౌంటింగ్ నిర్వహణ ప్రశాంతంగా నిర్వహించాలి: కలెక్టర్, ఎన్నికల అధికారిని ఇలా త్రిపాఠి

పోస్టల్ బ్యాలెట్ ఓట్ల లెక్కింపు తో కౌంటింగ్ ప్రక్రియ ప్రారంభం.

నవతెలంగాణ-ములుగు

అసెంబ్లీ ఎన్నికల కౌంటింగ్ ప్రక్రియ ప్రశాంతంగా నిర్వహించే విధంగా సన్నద్ధం కావాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారిని ఇలా త్రిపాఠి అన్నారు. శనివారం కలెక్టర్ ఛాంబర్ లో రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల కౌంటింగ్ నిర్వహణ పై ములుగు రిటర్నింగ్ అధికారి అంకిత్ తో కలసి కౌంటింగ్ అధికారులతో జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారిని ఇలా త్రిపాఠి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారిని ఇలా త్రిపాఠి మాట్లాడుతూ, డిసెంబర్ 3న ఉదయం 8 గంటలకు కలెక్టర్ ఆవరణంలోని ఈవీఎం గోదాం ప్రక్కన ములుగు అసెంబ్లీ నియోజకవర్గం సంబంధించిన కౌంటింగ్ ప్రక్రియ ప్రారంభ మవుతుందని, ముందస్తుగా పోస్టల్ బ్యాలెట్ లెక్కింపు ఉంటుందని అన్నారు. ములుగు అసెంబ్లీ నియోజకవర్గం కౌంటింగ్ హాల్లో 14 కౌంటింగ్ టేబుల్, ఒక పోస్టల్ బ్యాలెట్ లెక్కింపు టేబుల్ ఏర్పాటు చేయడం జరుగుతుందని, ప్రతి టేబుల్ వద్ద కౌంటింగ్ సూపర్వైజర్, కౌంటింగ్ అసిస్టెంట్, మైక్రో అబ్జర్వర్ ఒక బందంగా విధులు నిర్వహిస్తారని, అసెంబ్లీ నియోజకవర్గానికి 3 రిజర్వ్ బందాలు, 3 పోస్టల్ బ్యాలెట్ లెక్కింపు బందాలు అందుబాటులో ఉంటాయని అన్నారు. పోస్టల్ బ్యాలెట్ లెక్కింపు ప్రక్రియ సమయంలో ఫారం 13ఏ ఎట్టి పరిస్థితుల్లో బయటికి రావద్దని అన్నారు. పోస్టల్ బ్యాలెట్ లెక్కింపు ప్రక్రియ నిబంధనల ప్రకారం చివరి రౌండ్ లెక్కింపు ప్రారంభానికి ముందు పూర్తి చేయాలని కలెక్టర్ తెలిపారు. స్ట్రాంగ్ రూమ్ నుంచి కౌంటింగ్ హాల్ కు ముందస్తుగా కంట్రోల్ యూనిట్ లను హమాలీలు తీసుకుని వస్తారని, ప్రతి 2 టేబుళ్ళకు ఒక హమాలీ ఉంటారని, వారికి డ్రెస్ కోడ్ ఉంటుందని, ప్రతి టేబుల్ వద్ద వారికి కేటాయించిన కంట్రోల్ యూనిట్లు మాత్రమే చెక్ చేసి కౌంటింగ్ చేయాలని అన్నారు. కంట్రోల్ యూనిట్ లెక్కింపు ప్రారంభానికి ముందు కంట్రోల్ యూనిట్ లో నమోదైన మొత్తం ఓట్లు, ఫారం 17సి నందు నమోదైన ఓట్లు సరి చూసుకోవాలని, తేడా వస్తే వెంటనే సదరు కంట్రోల్ యూనిట్ ను రిటర్నింగ్ అధికారికి అప్పగించాలని కలెక్టర్ పేర్కొన్నారు. కంట్రోల్ యూనిట్ లో క్లాక్ ఎర్రర్ వస్తే కొత్త బ్యాటరీ వేసి ఆన్ చేయాలని, అప్పటికి క్లాక్ ఎర్రర్ వస్తే రిటర్నింగ్ అధికారికి అప్పగించాలని , కంట్రోల్ యూనిట్ లో ఎటువంటి ఇబ్బందులు వచ్చినా వెంటనే రిటర్నింగ్ అధికారికి సమాచారం అందించాలని అన్నారు. కంట్రోల్ యూనిట్ లో నమోదైన మొత్తం ఓట్లు, ఫారం 17సి నందు నమోదైన ఓట్లు ట్యాలీ చేసుకోని రిజల్ట్ బటన్ ప్రెస్ చేయాలని, కౌంటింగ్ ఏజెంట్లకు ఫలితాలు చూపించి వాటిని నిర్దేశించిన నమూనాలో నమోదు చేయాలని, 14 టేబుల్ వద్ద కౌంటింగ్ పూర్తయిన తర్వాత, ఆ రౌండ్ వివరాలు రిటర్నింగ్ అధికారి వెల్లడించిన తర్వాత మాత్రమే తదుపరి రౌండ్ కౌంటింగ్ ప్రారంభించాలని కలెక్టర్ తెలిపారు. కంట్రోల్ యూనిట్ల ఓట్ల లెక్కింపు పూర్తయిన తర్వాత వివి ప్యాట్ల లెక్కింపు ప్రారంభమవుతుందని, వివి ప్యాట్ల ఓట్ల లెక్కింపు ప్రక్రియ నిబంధనల ప్రకారం చేయాలని కలెక్టర్ పేర్కొన్నారు. కౌంటింగ్ నిర్వహించే సమయంలో అధికారులు, సిబ్బంది నిబంధనలను గుర్తించుకోవాలని, ఎన్నికల కమిషన్ నిర్దేశించిన మార్గదర్శకాలను పాటించాలని, కౌంటింగ్ హాల్లో అధికారులు, సిబ్బంది మౌనంగా ఉండాలని, ప్రశాంతంగా వ్యవహరించాలని, ఎటువంటి సందర్భం ఎదురైనప్పటికీ ప్రశాంతంగా లెక్కింపు ప్రక్రియ పకడ్బందీగా నమోదయ్యేలా చూసుకోవాలని, గందరగోళానికి గురి కావద్దని అన్నారు. వివిప్యాట్ స్లిప్పుల లెక్కింపు అప్రమత్తంగా చేయాలని, అనంతరం రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో ఆ స్లిప్పులను బ్లాక్ కవర్ లలో భద్రపర్చి సీల్ చేయాలని, ఈ ప్రక్రియ పూర్తి పారదర్శకంగా నిర్వహించాలని, ప్రక్రియ మొత్తం వీడియోగ్రఫీ చేయాలని కలెక్టర్ సూచించారు. కౌంటింగ్ కేంద్రంలోకి ఎవరికి సెల్ ఫోన్ అనుమతి లేదని, కౌంటింగ్ కేంద్రం వద్ద అవసరమైన తనిఖీ నిర్వహించేలా పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయాలని అన్నారు. కౌంటింగ్ సమయంలో కంట్రోల్ యూనిట్ లో ఎటువంటి ఎర్రర్ వచ్చిన వెంటనే అధికారి దష్టికి తీసుకుని రావాలని అన్నారు. కౌంటింగ్ కేంద్రానికి ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా గుర్తింపు కార్డు తీసుకుని రావాలని, కౌంటింగ్ కేంద్రం లోపల ఎవరికి సెల్ ఫోన్ అనుమతి లేదని, కౌంటింగ్ ఏజెంట్లతో ఎటువంటి సంభాషణలు పెట్టుకోవద్దని, ప్రశాంతంగా వ్యవహరించాలని ఎట్టి పరిస్థితుల్లో ఆగ్రహానికి గురి కావద్దని అన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ డి. వేణు గోపాల్, కౌంటింగ్ అధికారులు, రెవెన్యూ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

ములుగు జిల్లాలో ఫలితాలపై ఉత్కంఠ..

నేటి కౌంటింగ్‌కు అన్ని ఏర్పాట్లు

సిద్ధం చేసిన జిల్లా యంత్రాంగం

నవతెలంగాణ-ములుగు

అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు ములుగు జిల్లాలో అసక్తికరంగా మారనున్నట్లు తెలుస్తుంది. గురువారం జరిగిన ఓటింగ్ కు సంబంధించిన ఈవీఎం మిషన్లను ఇప్పటికే అధికారులు స్ట్రాంగ్ రూములకు తరలించి గట్టి భద్రత ఏర్పాట్లు చేసి మూడు అంచెల భద్రతను కట్టుదిట్టం చేశారు. జిల్లాలోని ములుగు నియోజకవర్గం కు సంబంధించిన ఫలితాలను నేడు జిల్లా కేంద్రంలో కౌంటింగ్‌కు ఏర్పాట్లు జిల్లా అధికారులు సిద్ధం చేశారు. సిబ్బంది ఉదయం 8 గంటల నుంచి కౌంటింగ్ ప్రక్రియ ప్రారంభించనున్నారు. ఇప్పటికే ఎన్నికల ఫలితాలపై ఎగ్జిట్ పోల్స్ ఫలితాలు రకరకాలుగా ఉండడంతో అధికార పార్టీ అభ్యర్థులతో పాటు ముఖ్య నాయకులు,





కార్యకర్తలను కలవరప రుస్తున్నాయి. బాక్సులలో అభ్యర్థుల భవిష్యం నేడు మరికొద్ది గంటల్లోనే గెలుపు ఓటములపై జిల్లాలో ఆసక్తికర చర్చ కొనసాగుతుందని చెప్పవచ్చు.

ఎవరికి వారే గెలుపు ధీమాలో అభ్యర్థులు..

అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసిన అభ్యర్థులు సీతక్క, నాగజ్యోతిలు ఎవరికి వారే గెలుపు ధీమాను వ్యక్తం చేస్తున్నారు. రాష్ట్రంలో అధికార పార్టీపై వ్యతిరేకత ఉందని కాంగ్రెస్ గాలి వీస్తుందని ఇప్పటికే ఎగ్జిట్ పోల్స్ ఫలితాలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ఫలితాలు కూడా మాపార్టీకే అనుకూలంగా ఉన్నాయని కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అధికారంలోకి వస్తు ందని అభ్యర్థులు, నాయకులు, కార్యకర్తలు గట్టి ధీమాతో ఉన్నారు. కాని అధికార పార్టీ అభ్యర్థులు సైతం నాయకులు, కార్యకర్తలు వచ్చేది తమ ప్రభు త్వమేనని బిఆర్ఎస్ పార్టీకి మెజార్టీ స్థానాలు తమ పార్టీకి వస్తాయని అంటున్నారు. దీనిపై మరికొద్ది గంటల్లోనే ఉత్కంఠకు తెరపడనుండగా ఇరుపార్టీల అభ్యర్థులు గెలుపు ధీమాతో పలితాలు అనంతరం సం బరాలు జరుపుకునేందుకు భారీగా ఏర్పాట్లు చేస్తు న్నారు. ఈసారి ఎన్నికల ఫలితాలు మాత్రం ఉత్కంఠ భరితంగా కొనసాగే పరిస్థితి నెలకొంది.

అసెంబ్లీ ఎన్నికలలో విధులు నిర్వహించిన ఆశా లకు, వైద్య సిబ్బందికి టీఏ, డీఏలు ఇవ్వాలి

సీఐటీయూ జిల్లా కార్యదర్శి రత్నం రాజేందర్

నవతెలంగాణ-ములుగు

నవంబర్ 30న జరిగిన అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా పోలింగ్ బూత్ దగ్గర మెడికల్ క్యాంప్ లో విదులు నిర్వహించిన ఆశాలకు, వైద్య సిబ్బందికి తక్షణమే టిఏ, డిఎల కింద ఒకరికీ రూ.1000 చొప్పున ఇవ్వాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి రత్నం రాజేందర్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి, జిల్లా కలెక్టర్‌లను కోరారు. శనివారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో కార్యాలయం అధికారి విజయభాస్కర్ కి ఈవిషయం పైన వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా రాజేందర్ మాట్లాడుతూ గత అసెంబ్లీ 2018 ఎన్నికల్లో పోలింగ్ బూత్ దగ్గర మెడికల్ క్యాంప్ డ్యూటీ లు చేసిన ఆశా లకు అప్పుడు రూ.500 చొప్పున టీఏ, డీఏ లు ఇవ్వడం జరిగిందన్నారు. మొన్న నవంబర్ 30న జరిగి న అసెంబ్లీ ఎన్నికల్లో డ్యూటీ చేసిన ఆశా లకు, వైద్య సిబ్బంది కు టీఏ, డీఏ లు ఇవ్వకపోవడం సమంజసం కాదని ఉదయం నుండి సాయంత్రం వరకు డ్యూటీ చేశారన్నారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ, కలెక్టర్ లు మానవతా ధృక్పధంతో అలోచించి మెడికల్ క్యాంప్ లో డ్యూటీ చేసిన ఆశాలకు టిఏ, డిఏ ఇవ్వాలని రాజేందర్ కోరారు. ఈకార్యక్రమంలో ఆశా యూనియన్ జిల్లా అధ్యక్షురాలు ఆర్ నీలాదేవి, జిల్లా ఉపాధ్యక్షులు గుండెబోయిన రవిగౌడ్, జిల్లా కమిటీ సభ్యురాలు బోడ శిరీష తదితరులు పాల్గొన్నారు.



దివ్యాంగులు ఆత్మస్థైర్యంతో ముందడుగు వేయాలి: సివిల్ జడ్జీ మాధవి



నవతెలంగాణ-గోవిందరావుపేట

దివ్యాంగులు ధైర్యంతో ఆత్మస్థైర్యంతో ముందడుగు వేయాలని కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి జిల్లా న్యాయ అధికార సంస్థ ములుగు జడ్జి టీ.మాధవి అన్నారు. శనివారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ, ములుగు ఆధ్వర్యంలో ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం, అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవంలో భాగంగా డిస్టిక్ మెడికల్ అండ్ హెల్త్ డిపార్టుమెంట్ వారి సహాయంతో రైతు వేదిక లో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా జడ్జి టి.మాధవి కార్యదర్శ, కమ్ సీనియర్ సివిల్ జడ్జి జిల్లా న్యాయ అధికార సంస్థ ములుగు పాల్గొని మాట్లాడుతూ హెచ్ఐవి సోకిన వ్యక్తులు వివక్షతకు గురికాకుండా ఆత్మస్థైర్యంతో మంచి జీవితం గడపాలని తెలియజేశారు. అలాగే న్యాయ సేవాధికార సంస్థ సివిల్ సప్లయస్ డిపార్ట్మెంట్ వారి సహాయం తో హై రిస్క్ గ్రూప్స్ కు ప్రతి నెల 10 కేజీల రైస్ ఇవ్వడం జరుగుతుందన్నారు. అలాగే అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం అనేది ప్రతి సంవత్సరం డిసెంబర్ 3న జరుపుకుంటున్నామన్నారు. దివ్యాంగులు ఆత్మస్థైర్యంతో ముందడుగు వేయాలని తెలియజేశారు. ఈకార్యక్రమంలో జె. సౌఖ్య, అదనపు జూనియర్ సివిల్ జడ్జి ములుగు, డాక్టర్ విపిన్ డిప్యూటీ డిఎంఅండ్ హెచ్ ఓ, ములుగు, డాక్టర్ చంద్రకాంత్ పోరిక, మెడికల్ ఆఫీసర్ ప్రైమరీ హెల్త్ సెంటర్ గోవిందరావుపేట, డాక్టర్ బి.పవన్ కుమార్, బి.తిరుపతయ్య, మేకల మహేందర్ చీఫ్ లీగల్ ఎయిడ్స్ డిఫెన్స్ కౌన్సిల్, బానోత్ స్వామి దాస్ డిప్యూటీ చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్, అడ్వకేట్ డి సుధాకర్, డి.సంజీవ లీగల్ ఆఫీసర్ ఆశ వర్కర్లు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

ఉత్కంఠకు నేడు తెర.. అభ్యర్థుల్లో టెన్షన్ టెన్షన్..

కీలకంగా మారనున్న పోస్టల్ బ్యాలెట్లు..

నవతెలంగాణ- ములుగు

గత రెండు నెలలుగా నెలకొన్న ఉత్కంఠకు నేడు తెరపడనుంది. నవంబర్ 30న అసెంబ్లీ ఎన్నికలు పూర్తికాగా కాంగ్రెస్, బిఆర్ఎస్ అభ్యర్థుల మధ్య ప్రధాన పోటీ నెలకొంది. గెలుపు పై ఎవరి ధీమా వారు వ్యక్తం చేస్తున్నారు. ప్రతిష్టాత్మకంగా జరిగిన ఈ అసెంబ్లీ ఎన్నికల్లో అభ్యర్థులతో పాటు ములుగు నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న ప్రజలలో తీవ్ర ఉత్కంఠ నెలకొని ఉంది. ఆదివారం ఉదయం 8 గంటల నుండి లెక్కింపు ప్రారంభమవుతుండగా ఇందుకోసం అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు. 14 టేబుల్ 22 రౌండ్ల వారిగా ఈవీఎంలలో నిక్షిప్తమైన ఓట్ల లెక్కింపు ప్రారంభ మవుతుంది. మూడు అంచల భద్రత వ్యవస్థతో కట్టుదిట్టమైన భద్రత మధ్య లెక్కింపు ప్రారంభమవుతుండగా, మధ్యాహ్నం వరకే పూర్తిస్థాయిలో విజేత ఎవరో స్పష్ట మవుతుంది. కాగా ఈఎన్నికల్లో పోస్టల్ బ్యాలెట్ ప్రధాన పాత్ర పోషించే అవకాశం ఉన్నట్లు తెలుస్తుంది.

నేడు మండల వ్యాప్తంగా 144 సెక్షన్: ఎస్సై సురేష్

నవతెలంగాణ-కన్నాయిగూడెం



తెలంగాణ రాష్ట్ర శాసనసభ ఎన్నికల సంబంధిత ఓట్ల లెక్కింపు నేడు (ఆదివారం) ములుగు నియోజకవర్గం, రాష్ట్ర వ్యాప్తంగా ఉన్నందున ముందస్తు చర్యల్లో భాగంగా భద్రత ఏర్పాట్ల దృష్ట్యా కన్నాయిగూడెం మండలంలో ఎలాంటి ఆవాంఛనీయ సంఘటనలు జరుగకుండా ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు మండల వ్యాప్తంగా 144 సెక్షన్ విధించబడింది. కావున మండలంలో వివిధ రాజకీయ పార్టీలకు సంబంధిత నాయకులు. కార్యకర్తలు ఎలాంటి ర్యాలీలు, బాణాసంచా పేల్చడం డీజే శబ్దాలు, నలుగురికంటే ఎక్కువ మంది గుమిగుడి ఉండడం, వ్యక్తిగతంగా రెచ్చగొట్టే ప్రసంగాలు చేయడం నిషేడించబడిందని. కావున ఎన్నికల ఫలితాలా అనంతరం 24.గంటల తర్వాత ప్రభుత్వ అధికారుల ఆదేశాల మేరకు సంబరాలు జరుపుకోవచ్చని స్థానిక ఎస్సై సూరేష్. శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎన్నికల కమిషన్ ఆదేశాలు ఎవరైనా ఉల్లంఘీస్తే చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.